## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:266 | మంగళవారం ఏప్రిల్ 28, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం

## విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేలా చర్యలు

## విద్యుత్ శాఖపై సమీక్షలో సీఎం చంద్రబాబు నాయుడు



విద్యుత్ కొనుగోలు ఛార్జీలు తగ్గించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. యూనిట్ ధరను రూ.4.60కు తగ్గించేలా కసరత్తు చేస్తోంది. సోమవారం నాడు విద్యుత్ శాఖపై సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకు సీఎం కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యంగా చర్యలు చేపట్టాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈవీ వాహనాల వినియోగంపై ప్రజల్లో విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన రంగంలో పరిశోధనకు ప్రత్యేక ఎనర్జీ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. పీఎం సూర్య ఘర్, కుసుమ్ పథకాల అమలులో లక్ష్యాలు చేరుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. విద్యుత్ వినియోగదారులకు, నిరంతర విద్యుత్ సరఫరా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను గణనీయంగా తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. విద్యుత్ కొనుగోళ్ల భారం తగ్గించుకునేందుకు ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ ఎంఓయూలు కుదుర్చుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పీఎం కుసుమ్ సహా సోలార్ రూఫ్‌టాప్ ప్రాజెక్టులను వేగవంతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు.

2లో..

# ఇప్పుడు వెళ్తున్నా..

## ఆరోజు మళ్లీ తిరిగొస్తా: బెంగాల్‌లో మోదీ

- తిరిగి వస్తా: పశ్చిమ బెంగాల్‌లో భాజపా అధికారంలోకి వస్తుందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను మళ్లీ రాష్ట్రానికి వస్తానని తెలిపారు.
- ఎన్నికల ఫలితాలు: మే 4న ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామని, అదే ఉత్సాహంతో తాను ఇప్పుడు వెళ్తున్నానని పేర్కొన్నారు.
- ప్రజల మద్దతు: బారక్‌పుర్ ర్యాలీలో పాల్గొన్న మోదీ.. తనను ఆశీర్వదించడానికి వేలాది మంది ప్రజలు రావడం చూసి సంతోషం వ్యక్తం చేశారు.



2లో..

బెంగాల్‌లో భాజపా అధికారంలోకి వస్తుందని ప్రధాని మోదీ (గ్రావీ ఛీఖితీవఅఎతీఖ వీశీఎఱ) విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో నేడు చివరి ర్యాలీలో పాల్గొన్నానని.. మళ్లీ బెంగాల్‌లో భాజపా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్రానికి తిరిగి వస్తానని ఆశిస్తున్నట్లు తెలిపారు. మే 4న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక రాష్ట్రమంతా మిఠాయిలు పంచుతామన్నారు. అదే ఉత్సాహంతో నేడు తాను వెళ్తున్నట్లు పేర్కొన్నారు. తాను హెలిప్యాడ్ దిగి వస్తుంటే దాదాపు 2 కిలోమీటర్ల దూరం వరకు ఇరువైపులా ప్రజలు ఎదురుచూస్తూ ఉన్నారని అన్నారు. తనను ఆశీర్వదించడానికి వేలాదిమంది ప్రజలు వస్తారని ఊహించలేదని సంతోషం వ్యక్తంచేశారు. బెంగాల్‌లోని బారక్‌పుర్‌లో నిర్వహించిన ప్రచారంలో ఈ వ్యాఖ్యలు చేశారు.

## భారతీయ సిబ్బంది ఉన్న నౌకపై ఇరాన్ దాడి



2లో..

## అప్పుడు రెండు గదుల ఇంట్లోనే సర్దుకునే వాళ్లం: సచిన్



2లో..

## ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి



2లో..

# విశాఖకు చేరుకున్న లోకేశ్

## ఘనంగా స్వాగతం పలికిన టిడిపి నేతలు

విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్‌కు ఘనంగా స్వాగతం లభించింది. నగరానికి విచ్చేసిన మంత్రికి టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. టీడీపీ నేత చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'జాబ్ క్రియేటర్ ఇన్ చీఫ్ (వైజాగ్)' అంటూ ప్లకార్డులు పట్టుకుని ఘనంగా స్వాగతించారు. ఎయిర్‌పోర్టు వద్ద మంత్రి లోకేశ్ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించారు. ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు, గూగుల్ ప్రతినిధుల తేనీటి విందులో పాల్గొనేందుకు నగరానికి లోకేశ్ వచ్చారు. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు నాయుడు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నారు. కార్యక్రమానికి హాజరుకానున్న పలువురు ప్రముఖులకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ స్వాగతం పలకనున్నారు. మరోవైపు ఈ రోజు రాత్రి నోవాటెల్ హోటల్‌లో గూగుల్ ప్రతినిధుల గౌరవార్థం తేనీటి విందులో మంత్రి లోకేశ్ పాల్గొంటారు.





పట్టించుకోని ఎక్సైజ్,పోలీస్ శాఖ

# విచ్చలవిడిగా గ్రామాల్లో బెల్ట్ షాపులు

## మందుకు బానిసవుతున్న యువత



యువత బానిస, అధికారులు మొద్దునిద్ర

2లో

**రాజుపాలెం ఏప్రిల్ 28 :** రాజుపాలెం మండలంలోని అన్ని గ్రామాల్లో మద్యం బెల్ట్ షాపులు విచ్చలవిడిగా వెలిశాయి.గుడి,బడి, నివాస ప్రాంతాలని తేడా లేకుండా బెల్టు షాపుల ద్వారా యదేచ్ఛగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయి.



## సచివాలయంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నెదుట రాష్ట్ర సచివాలయంలో అగ్నిమాపక శాఖ, ఎస్.ఆర్.ఎఫ్ లు సంయుక్తంగా అగ్నిప్రమాదాల నివారణపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాయి. సచివాలయం లోని అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ అవగాహన కార్యక్రమంలో అగ్ని భద్రతా చర్యలపై అవగాహన తోపాటు అత్యవసర పరిస్థితుల్లో చేపట్టాల్సిన చర్యలపై అగ్ని భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక అగ్ని భద్రతా చర్యలు, ఎవాక్యుయేషన్ డ్రిల్స్ విధానం, అత్యవసర ప్రతిస్పందన విధానాల ప్రాముఖ్యతపై వివరంగా అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలకు కారణమయ్యే మూలాలు,

2లో..

## ఏపీఎస్ఆర్టీసీలో డీజిల్ కొరత లేదు: ఈడీ రవివర్మ



అమరావతి: ఏపీఎస్ఆర్టీసీలో డీజిల్ కొరత లేదని.. ఆర్టీసీ ఇంజినీరింగ్ విభాగం ఈడీ రవి వర్మ తెలిపారు. మొత్తం 11 వేల బస్సులు ఉన్నాయని, రోజుకు 7.5 లక్షల లీటర్ల డీజిల్ ఖర్చవుతుందని అన్నారు. ప్రస్తుతం అన్ని బస్సు సర్వీసులు నడుస్తున్నాయని చెప్పారు. ఆయిల్ కంపెనీ ప్రతినిధులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నామని తెలిపారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం,



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 27,2026:**
జైపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శివారం గ్రామంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి అంజన్ గౌడ్ సోమవారం రోజున ప్రారంభించారు, సర్పంచ్ అంజన్ గౌడ్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలని, ప్రభుత్వం గ్రేడ్ ఏ రకముకు 2389, సాధారణ రకము కు,2369 రూపాయల మద్దతు ధర కల్పిస్తున్నట్టు, కాబట్టి రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళారులకు వద్దు విక్రయించవద్దని కోరారు, ఈ కార్యక్రమంలో రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## మాచర్ల అర్బన్ ఎస్ఐ గా కత్తి స్వర్ణలత



●ఎస్ఐ ని మర్యాదపూర్వకంగా కలిసిన 4 వవార్డు ఉపాధ్యక్షులు కొప్పుల గోపి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 27,**
మాచర్ల పట్టణ నూతన ఎస్సై స్వర్ణలత ని మాచర్ల 4వ వార్డు ఉపాధ్యక్షులు కొప్పుల గోపి మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి, పట్టణ శాంతి భద్రతల పరిరక్షణలో విజయవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## గజగట్లపల్లిలో వైభవంగా రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ఉత్సవాలు



**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఏప్రిల్ 27, మెదక్ జిల్లా**
చిన్నశంకరంపేట మండల పరిధి గజగట్లపల్లిలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయ ఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. అర్చకులు రాఘవేంద్ర శర్మ,రామ్ శర్మ, పంతులు అధ్వర్యంలో యజ్ఞం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో మారు మోగాయి. మంగళవారం రేణుకా ఎల్లమ్మ తల్లి కల్యాణం నిర్వహిస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

## బైక్ తాళం చెవి కిందపడేశారని గొడవ.. ఒకరి హత్య

తాడిపత్రి: బైక్ తాళం చెవిని కింద పడేశారనే విషయమై స్నేహితుల మధ్య చోటుచేసుకున్న గొడవ.. ఒకరి హత్యకు దారితీసింది. తాడిపత్రికి చెందిన దూదేకుల అబ్దుల్లా, గౌస్, కార్తిక్ స్నేహితులు. గతంలో ఓసారి అబ్దుల్లా బైక్ తాళం చెవిని కింద పడేశారనే విషయంలో.. అబ్దుల్లాకు కార్తిక్, గౌస్, మరో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలోనే గౌస్, కార్తిక్ కలిసి పక్కనే ఉన్న నాపరాళ్లతో అబ్దుల్లాపై దాడి చేశారు. తీవ్ర గాయాలు కావడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సమాచారం.

## ప్రతి కుటుంబం ఖచ్చితంగా వివరాలు నమోదు చేసుకోవాలి

మొదటి పేజీ తరువాయి
**జనగణనతో పథకాల ప్రయోజనాలు సరిగ్గా అందుతాయి**
**జనగణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**
**ఖమ్మంలో వివరాలను నమోదు చేసుకున్న భట్టి**
రాష్ట్రంలోని ప్రజలందరు జనగణనలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే విధానాన్ని ప్రోత్సహిస్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్వయంగా ఈ పక్రియను పూర్తి చేశారు. ఈ విధానం ద్వారా జనగణనలో సమాచార సేకరణ సులభతరం అవుతుందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో జనగణన 2027 పక్రియలో భాగంగా, ప్రతి కుటుంబం తమ వివరాలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని చెప్పారు. దీని ద్వారా ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ప్రజలకు సరిగ్గా అందుతాయని ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర,
చీఫ్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్, టెక్నీకల్ అసిస్టెంట్ హిమవర్ష తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

మొదటి పేజీ తరువాయి
అగ్ని భద్రత, , రక్షణ చర్యలను లైవ్ డిమానిస్ట్రేషన్ ద్వారా వివరించారు.ఈ సంద్రాభంగా అగ్నిమాపక శాఖ జాయింట్ డైరెక్టర్ వెంకటనారాయణ, సచివాలయ చీఫ్ సెక్యూరిటీ అధికారి దేవీదాస్, .డీ.ఎఫ్.ఓ లు వెంకన్న, శ్రీనివాస్, ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర అగ్నిమాపక శాఖ బృందాలచే ప్రత్యక్ష ప్రదర్శనలు (లైవ్ డెమోస్), మాక్ డ్రిల్‌లు నిర్వహించారు. ్గ÷ర్ ఎక్టింగ్విషర్లు,్గ÷ర్ హైడ్రెంట్లను ఉపయోగించే విధానం, అత్యవసర పరిస్థితుల్లో ఎవాక్యుయేషన్ విధానాలపై శిక్షణ ఇచ్చారు. అగ్నిప్రదాం సంభవిస్తే చేపట్టాల్సిన చర్యలు, లిఫ్ట్ లను ఉపయోగించకపోవడం, కేవలం మెట్ల మార్గం ద్వారానే వెళ్లడం తదితర చర్యలను ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీల భర్తీకి నిర్ణయం: మంత్రి సంధ్యారాణి

మొదటి పేజీ తరువాయి
నియామకానికి జిల్లాల్లో ప్రకటనలు జారీ చేస్తారని చెప్పారు. రాష్ట్రంలో 5 వేల మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీలుగా ఉన్నతీకరించినట్లు తెలిపారు. ఇందులో మొదటి విడతగా 2,645 కేంద్రాల్లో సహాయకులను నియమించే ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

## రాష్ట్రంలో దైన్యంగా రైతుల పరిస్థితి

మొదటి పేజీ తరువాయి




డీలిమిటేషన్ బిల్లుపై చర్చ సందర్భంగా బ్రిటిషర్లు భారత్, పాకిస్థాన్‌ను వేరుచేసినట్టు అత్యంత చెత్త విధానంతో ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణను వేరుచేశారంటూ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలోనే ఉన్న కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సహా 16మంది రాష్ట్ర ఎంపీలు ఎవరూ దానిపై కనీసం అభ్యంతరం తెలుపకుండా మౌనంగా ఉన్నారని.. అదే పార్లమెంట్‌లో మన ఎంపీలు ఉండుంటే తేజస్వి సూర్య మాట్లాడిన మాటలకు రణరంగం చేసేవాళ్లు అని పార్టీ అంతర్గత సమావేశంలో అభిప్రాయపడ్డారు.
ఈ 16 మంది కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు తెలంగాణలో పుట్టలేదా? వాళ్లకు తెలంగాణ పౌరుషం లేదా? అని ప్రశ్నించారు. ఎంపీ తేజస్వి సూర్య అనే వెధవ మాట్లాడిన మాటలను ఎందుకు ఎండగట్టలేదని నిలదీశారు. అదే ఒక్క బీఆర్ఎస్ ఎంపీ ఉన్నా పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పించేటోళ్లమని స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉండి పౌరుషంగా లేకుండా వ్యవహరించారని మండిపడ్డారు. ఒకప్పుడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యవసాయ రంగం నుంచి ఇతర అన్ని రంగాల్లో నంబర్‌వన్‌గా నిలబెట్టామని కేసీఆర్ తెలిపారు. కానీ ఈ ప్రభుత్వం భూముల కబ్జాల్లో నంబర్‌వన్, కూలగొట్టడంలో నంబర్‌వన్‌గా నిలబట్టే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయలేని స్థితిలో చేతకానితనంతో ఉన్నదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లు లేకపోవడం వల్ల రైతన్నలు పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే తీవ్రంగా బాధ అవుతుందని అన్నారు. చిల్లర కూతలు, చిల్లర మాటలు మాట్లాడుతున్న ముఖ్యమంత్రి, మంత్రులను చూస్తే జాలి వేస్తుందని అన్నారు. ఇక ఈ అంతర్గత సమావేశంలోనే జీవన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యవర్గానికి పరిచయం చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డిని పార్టీ జనరల్ సెక్రటరీగా ప్రకటించారు.

## రెన్యూవబుల్ ఎనర్జీ ఉత్పాదన పెంచడమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి
ఇప్పటికే కుదుర్చుకున్న ప్రాజెక్టులు 60 రోజుల్లోపు కార్యకలాపాలు ప్రారంభించేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ భవనాలపై సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టాలని వారికి ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖలతోపాటు ప్రజల్లో విద్యుత్ పొదుపుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని.. అందుకోసం విద్యుత్ పొదుపు ఉపకరణాల వినియోగాన్ని ప్రోత్సహించేలా కార్యాచరణ రూపొందించాలని విద్యుత్ శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా విద్యుత్ రంగం అస్తవ్యస్తమైందని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. ముఖ్యంగా పీపీఏల రద్దు నిర్ణయంతో ప్రజలపై రూ. 9,000 కోట్ల భారం పడిందని విమర్శించారు. విద్యుత్ వినియోగించకుండానే ఆ మొత్తాన్ని కంపెనీలకు చెల్లించడం వైసీపీ ప్రభుత్వం చేసిన గొప్ప తప్పిదమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితిని సరిదిద్దుతూ ఎలాంటి టారిఫ్ పెంపు లేకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా సమర్థవంతంగా విద్యుత్ వ్యవస్థను నడిపిస్తున్నామన్నారు. ఈ సమీక్షలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ట్రాన్స్‌కో, జెన్‌కో ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## అప్పుడు రెండు గదుల ఇంట్లోనే సర్దుకునే వాళ్లం: సచిన్

మొదటి పేజీ తరువాయి
విశాఖ: ఏయూ నుంచి వచ్చిన అనేక మంది భిన్న రంగాల్లో రాణించారని క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ అన్నారు. విశాఖలో నిర్వహించిన ఏయూ శతాబ్ది మహోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. “మా నాన్న కూడా ప్రొఫెసర్. ఆయనకు చదువు అంటే ఎంతో ఇష్టం. ఆయన సాధారణమైన నేపథ్యం నుంచి వచ్చారు. కేవలం రెండు గదుల ఇంట్లోనే సర్దుకునేవాళ్లం. క్రీడాకారుడిగా నిలదొక్కుకున్నాకే కారు కొనుక్కున్నాను. పనిలో నిమగ్నమైతే క్రమంగా ఒత్తిడి అధిగమించవచ్చు. నెట్స్‌లో ఎంతో సాధన చేయడం వల్లే క్రికెట్‌లో రాణించాను. లక్ష్యం చేరుకునే క్రమంలో మనసులో అనేక అనుమానాలు వస్తాయి. ఏ రంగంలోనైనా ఆత్మవిశ్వాసమే ఆయుధం” అని పేర్కొన్నారు.

## ఇప్పుడు వెళ్తున్నా..

### ఆరోజు మళ్లీ తిరిగొస్తా: బెంగాల్‌లో మోదీ

మొదటి పేజీ తరువాయి
రాజకీయాల్లోకి ప్రవేశించి.. భాజపాలో చేరిన తర్వాత ఓ కార్యకర్తగా పార్టీ ఏది చేయమన్నా చేశానని ప్రధాని వెల్లడించారు. ఎన్నికల బాధ్యతలు స్వీకరించడం కూడా ఇందులో భాగమేనని అన్నారు. తనకు ప్రత్యేకంగా ఓ కుటుంబం అంటూ ఏదీ లేదని.. దేశ ప్రజలే తన కుటుంబమని పేర్కొన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా తాను దేశంలోని ప్రతి ప్రాంతంలో పర్యటిస్తున్నానని..ఈ రోడ్‌షోలే తనకు పుణ్యయాత్రలని వ్యాఖ్యానించారు.
భాజపాలో ఆప్ ఎంపీల విలీనానికి గ్రీన్ సిగ్నల్
వారు అధికారంలోకి రావడానికి కారణమైన “మా-మాటి-మనుష్” (తల్లి-దేశం-ప్రజలు) నినాదాన్నే టీఎంసీ నేతలు విడిచిపెట్టారని ప్రధాని ఆరోపించారు. ఎన్నికల ప్రచార సమయంలో వారు ఒక్కసారి కూడా ఈ నినాదాన్ని ప్రస్తావించకపోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆ పార్టీ నేతలు రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి దూషణలు, బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. టీఎంసీ పాలనలో మహిళలపై మునుపెన్నడూ లేని స్థాయిలో దాడులు జరుగుతున్నాయని, నేరస్థులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నిందితులను కఠినంగా శిక్షిస్తామన్నారు.

## భారతీయ సిబ్బంది ఉన్న నౌకపై ఇరాన్ దాడి

మొదటి పేజీ తరువాయి
ఒమన్ తీర సమీపంలో భారతీయ సిబ్బందితో వెళ్తున్న నౌకపై ఇరాన్ కోస్ట్‌గార్డ్ దళాలు కాల్పులు జరిపాయి. ఈ విషయాన్ని కేంద్ర ఓడరేవులు, నౌకా రవాణా, జలమార్గాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. టోగో దేశ జెండాతో వెళ్తున్న ఎంటీ సిరాన్ అనే చమురు నౌకపై శనివారం ఈ దాడి జరిగినట్లు తెలిపింది. ఇతర నౌకలతో పాటు ఎంటీ సిరాన్ (జష్ట్రవఎఙఅఝశ్రీ ఝఅనివతీ) కలిసి ప్రయాణిస్తుండగా ఇరాన్ తీర రక్షకదళం దానిని అడ్డగించి, హెచ్చరికగా పలు రౌండ్ల కాల్పులు జరిపినట్లు పేర్కొంది.
అక్కడి పరిస్థితులను పర్యవేక్షించడానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (వీజూా), భారత రాయబార కార్యాలయాలు అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది. నౌకలోని సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఎంతమంది ఉన్నారనే విషయంపై స్పష్టత లేదు.

# విచ్చలవిడిగా గ్రామాల్లో బెల్ట్ షాపులు




మొదటి పేజీ తరువాయి
ఎక్సైజ్, పోలీస్ శాఖ కనుసన్నలోనే బెల్ట్ షాపుల హవా కొనసాగుతుందని విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో బెల్టు షాపుల ద్వారా రాత్రి,పగలు అనే తేడా లేకుండా విక్రయాలు సాగుతున్న నియంత్రించాల్సిన అధికారులు నామమాత్రపు దాడులైన చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.మండలంలో మూడు మద్యం దుకాణాలు ఉండగా వాటికి సమాంతరంగా బెల్టు షాపుల ద్వారా అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి.
ృమద్యానికి బానిస అవుతున్న యువత..
గ్రామాలలో బెల్ట్ షాపులు జోరుగా సాగుతూ ఉండటంతో వయస్సుతో సంబంధం లేకుండా యువత మద్యానికి బానిస అవుతూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.అన్ని గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న.. సంబంధిత అధికారులు చూడకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది.
ృకిరాణా.. బడ్డీ కొట్టులే బెల్టు షాపులు
ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయం గా నిర్వహించేవారు కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి అయితే బెల్ట్ షాపులు అంటే మద్యం దుకాణాల కనిపించవు గ్రామాల్లో ఉన్న కిరాణా..బడ్డి కొట్టు లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు.ఎంత రాత్రి అయినా మందుబాబులకు మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అయితే దాడులు నిర్వహించే అబ్కారీ,పోలీసులు మళ్లీ గ్రామాల వైపు కన్నెత్తి చూడకపోవటంతో ఇష్టా రీతిన బెల్టు షాపులు కొనసాగుతున్నాయని గ్రామీణ ప్రజలు వాపోతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే

**జన సముద్రం అశ్వరావుపేట.**

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందని అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం అశ్వరావుపేట గ్రామంలో ఏర్పాటు దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన నిబంధనల ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటించి రైతుల తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తూకం, రవాణా



వంటి అని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ధాన్యం బస్తాలను తూకం వేయడం ద్వారా కొనుగోలు ప్రక్రియను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ జూపల్లి రమేష్ బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నంశెట్టి సత్యనారాయణ, రేమళ్ళ కేదార్నాథ్, కాసాని పద్మ శేఖర్, కానూరి మోహన్ రావు, మూడో వార్డ్ కౌన్సిలర్ చిన్నంశెట్టి శ్రీను, రైతులు చిలుకూరి రాంబాబు, మంకెన ప్రసాద్, కొత్త ప్రవీణ్, సత్ర పు శ్రీను, ఆకుల రామకృష్ణ, చిన్నంశెట్టి నాగరాజు,మరియు వ్యవసాయ శాఖ అధికారులు అటవి శాఖ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**•బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కేంద్రంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, ఎల్కతుర్తి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కూడా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల



అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను గుర్తుచేశారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం సాగిన ఉద్యమంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం కేసీఆర్ గారు చేపట్టిన నిరాహార దీక్షలు, ఆయన చూపిన నాయకత్వం రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. అలాగే, రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్ గారు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణను దేశంలో ముందంజలో నిలిపారని కొనియాడారు. ఆయన సేవలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, మాజీ మండల అధ్యక్షులు యేల్తూరి స్వామి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, యూత్ నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు మదార్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సర్పంచులు, ఉప సర్పంచులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కో-ఆప్షన్ సభ్యుల ఘన విజయం

**జన సముద్రం ప్రతినిది పీ శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల నియామక ప్రక్రియ సోమవారం విజయవంతంగా పూర్తైంది. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా నలుగురిని కో-ఆప్షన్ ద్వారా ఎంపిక చేశారు. జనరల్ (మహిళ) విభాగం నుంచి శ్రీమతి కండె సీతారాములమ్మ, జనరల్ నుంచి చుక్క అల్లాజీ గౌడ్, మైనారిటీస్ (మహిళ) నుంచి హలీమా బేగం, మైనారిటీస్ (సాధారణ) నుంచి మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ సభ్యులుగా ఎంపికయ్యారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను



పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, కొత్తగా ఎన్నికైన సభ్యులు పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరించాలని సూచించారు. సమన్వయంతో పని చేస్తే మున్సిపాలిటీ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని పేర్కొన్నారు. కో-ఆప్షన్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధించడంతో, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గీతా ఆచారి, మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, కౌన్సిలర్లు మోక్తాల వెంకటయ్య, ఎర్రవోలు మహేష్, నిరంజన్, సునీత ప్రశాంత్, మాజీ జెడ్పిటిసి కండే హరిప్రసాద్, బాజీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, మాజీ కౌన్సిలర్లు శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, విజయ్ కృష్ణ, రవి గౌడ్, దోసకంటి యాదయ్య, రవి రాథోడ్, సందీప్, రాజు, లక్ష్మన్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఇంటర్వ్యూలు

**•ఎంపీడీవో ఎన్. విజయకుమార్ తెలిపారు**

**ఎల్కతుర్తి ఏప్రిల్ 27(జనసముద్రం)**

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్పొరేషన్ వార్షిక ప్రణాళిక రుణాల కింద లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ఇంటర్వ్యూలు 29-04-2026 తేదీన ఉదయం 10:30 గంటలకు ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రుణాల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. అభ్యర్థులు తమ



దరఖాస్తులను రెండు సెట్లుగా సిద్ధం చేసి ఇంటర్వ్యూకు తీసుకురావాలని కోరారు. సరైన పత్రాలు సమర్పించిన అభ్యర్థులను మాత్రమే ఎంపిక ప్రక్రియలో పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే ముందు అభ్యర్థులు తప్పనిసరిగా క్రింది సర్టిఫికెట్లను జతపరచుకోవాలి:ఆధార్ కార్డురేషన్ కార్డుకుల ధ్రువీకరణ పత్రంఆదాయ ధ్రువీకరణ పత్రంపర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్ (అవసరమైతే)పట్టాదారు పాస్‌బుక్‌సంబంధిత వ్యవసాయ పథకాలకు సంబంధించిన సర్టిఫికెట్‌దివ్యాంగులైతే సదరం సర్టిఫికెట్‌పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలుఎంపీడీవో అభ్యర్థులకు సూచిస్తూ, అవసరమైన అన్ని పత్రాలు పూర్తిగా సిద్ధం చేసుకుని సమయానికి హాజరైతే ఎంపిక ప్రక్రియ సులభంగా జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని అభివృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకురాలు ఓబిలినేని శ్రీలత ను పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వపురం మండలం నెల్లిపాక బంజర గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకురాలు ఓబిలినేని శ్రీలత అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే అవసరమైన



వైద్య సహాయం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గొల్లపల్లి నరేష్, బిక్కసాని సత్యనారాయణ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి మండల్ తర్నికల్ గ్రామం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**



తర్నికల్ గ్రామంలో దీ=ా పార్టీ జెండా ఎగరవేస్తున్న గోరటి శ్రీనివాస్ ఎండి వృత్తం ది వర్కాల దేవయ్య వాటం రవి బచ్చుల కూర సుల్తాన్. 8 వార్డ్ నెంబర్ వేరే కృష్ణయ్య వర్కాల పరశురాములు

# ఎల్లికల్ గ్రామంలో ఎతీం పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా జెండా ఎగురవేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్ సర్పంచ్ జల్లెల్ల కృష్ణ యాదవ్ పార్టీ అధ్యక్షుడు గుండయ్య



**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

ఉప సర్పంచ్ మున్యా నాయక్ వర్డ్ సభ్యులు లోకేష్ పర్వతాలు పరమేష్ శేఖర్ మొగులాల్ వెంకటాపూర్ విష్ణు పాల్గొన్నారు మండలంలోని లింగసానిపల్లి గ్రామంలో జెండా ఎగురవేసిన సింగం విజయ్ గౌడ్ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అజయ్ మాజీ సర్పంచ్ పరశురాములు బిమయ్య ఫకీరు గౌడ్ రాజు గౌడ్ వేణమ్మ రాజు లింగారెడ్డి పాల్గొన్నారు

# ఎత్తిన జెండా దించకుండా గమ్యం చేర్చిన ఉద్యమ వీరుడు కెసిఆర్

**•బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్**

**వెల్దండ,ఏప్రిల్,28(జనసముద్రం న్యూస్**

మండల పరిధిలోని చేర్కూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ 26 ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్ మరియు గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,అనంతరం గ్రామ ప్రధాన కూడలిలో బిఆర్ఎస్ జండా ఎండి అలీలుద్దీన్ ఎగిరేశారు,ఈ కార్యక్రమంలో ఎండి అలీలుద్దీన్ మాట్లాడుతూ ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి ఎన్నో కుట్రలు,కుతంత్రాలను ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడిన ఉద్యమ వీరుడు కెసిఆర్ అని అన్నారు, అలాగే దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్తిత్వం బిఆర్ఎస్ పార్టీని అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు,బిఆర్ఎస్ గ్రామ గౌరవ అధ్యక్షుడు మైసయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ, వార్డు మెంబర్లు పురుగుల రమేష్, సామ కుమారస్వామి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం,గొడుగు యాదయ్య,మీసాల రాజు,గొర్రె జంగయ్య,రామరాజు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# నూతన ఎస్సై నరసింహారావుకు ఎల్కతుర్తిలో ఘన సత్కారం

**•ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అడ్డూరి అనిల్**

**ఎల్కతుర్తి, ఏప్రిల్ 27(జనసముద్రం)**

ఎల్కతుర్తి మండలానికి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్సై) నరసింహారావుకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన సత్కారం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అడ్డూరి అనిల్ మాదిగ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సైకి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అనిల్ మాదిగ మాట్లాడుతూ, మండల ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేలా ఎస్సై నరసింహారావు కృషి చేయాలని కోరారు. మండలంలో శాంతి భద్రతలను మరింత బలోపేతం చేసి ప్రజలకు న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన



బాధ్యతలు చేపట్టిన ఎస్సై నరసింహారావుకు ఎమ్మార్పీఎస్ మండల పక్షాన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో-కన్వీనర్ బొంకురి కార్తీక్ మాదిగ, చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు శనిగరం వంశీ మాదిగ, మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు బొంకురి వంశీ మాదిగ, మండల నాయకులు చిలుముల రమేష్ మాదిగ, అడ్డూరి నవీన్ మాదిగ, అడ్డూరి ప్రశాంత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవము సందర్భంగా జెండా ఎగరవేసిన మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఏప్రిల్ 28**

కూకట్పల్లి కేపీహెచ్బీ డివిజన్ పరిధిలో అధ్యక్షులు కృష్ణారెడ్డి 9వ ఫేస్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధినీ ప్రజలు ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటున్నారని... ప్రజల ఆకాంక్షల నెరవేర్చేలా తిరిగి మళ్లీ బిఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికలలో అఖండ మెజారిటీ సాధించి ముఖ్యమంత్రిగా కేసీఆర్ పదవి బాధ్యతలు చేపడతారని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అండగా ఉంటా.

**•మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.**

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

కల్వకుర్తి నియోజకవర్గం చారగొండ మండలం చంద్రయాన్ పల్లి గ్రామానికి చెందిన కందుకూరి మధు ఆర్థిక ఇబ్బందులతో చనిపోవడం జరిగింది. ఈ విషయం స్తానిక బీఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకుల ద్వారా10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఏ చిన్న సమస్య వచ్చినా ఆదుకుంటామని రాబోయే రోజుల్లో పిల్లల చదువుల కోసం కూడా ఆర్థికంగా



ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జి ఎస్ ఆర్ యువసేన నాయకులు ముత్యాల రమేష్, జిల్లెల్ల 3 వార్డు సభ్యులు ముత్యాల నరేష్,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రామకృష్ణ, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను, ఉపాధ్యక్షులు రామస్వామి, మాజీ సర్పంచ్ అప్పల సత్తయ్య గౌడ్, బాలస్వామి గౌడ్, మల్లేష్, శ్రీను, వెంకయ్య, రవి కుమార్, రాకేష్, మహేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్దండలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ విడుదల

**వెల్దండ,ఏప్రిల్, 28(జనసముద్రం న్యూస్)**



వెల్దండ మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వివిధ ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈనెల 29న బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లి గ్రామంలో జరుగు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ బీసీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని, గౌరవ అతిథులుగా చారకొండ డాక్టర్ వెంకటేష్, బైరి నరేష్, మా పల్లె శంకర్, జల్లి కృష్ణ, ఎమ్మెస్ రాజులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, కావున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దివ్య క్షేత్రం భద్రాద్రి గోదావరి స్నాన ఘట్టాల వద్ద అంగరంగ వైభవంగా జరిగిన గోదావరి నదీహారతి.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**




భద్రాద్రి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దివ్య క్షేత్రం భద్రాచలం పుణ్య గోదావరి స్నాన ఘట్టాల వద్ద గోదావరినదీ హారతి భక్తి శ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో భద్రాచలం సబ్ కలెక్టర్ సతీమణి, వారి కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొని గోదావరి మాతకు హారతులు సమర్పించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గారి సంకల్పంతో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలలో ప్రారంభమై సుమారు నాలుగు నెలలకు పైగా ప్రతి ఆదివారం బ్రాహ్మణ పురోహిత సంఘం వారి పౌరోహిత్యంలో నిర్వహిస్తున్న గోదావరి నదీహారతి కార్యక్రమానికి స్థానిక అధికారులు, గ్రామపంచాయతీ వారు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక రెడీమేడ్ వస్త్ర దుకాణాల వారు, సహాయ సహకారాలు అందిస్తుండగా బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులురామావఝు ల. రవికుమార్, పవన్ కుమార్ శర్మ, సత్య ప్రసాద్ శర్మ, బుక్కపట్నం. రామాచార్యులు, కాదంబరి కృష్ణ శర్మ, సిరిపురపు. పని కుమార్ శర్మ, తేజ శర్మ, పివీఎస్ ఎన్ రెడ్డి, రామకృష్ణ, వి .హి.ప తిరుపతిరావు మొదలగువారు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సారపాక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని. చి. విహారిక క్లాసికల్ డాన్స్ తో ప్రేక్షకులను ఆనందింపజేశారు.

ముందుగా గణపతి పూజతో ప్రారంభమై, శ్రీరామ అష్టోత్తరం, గోదావరి అష్టోత్రం నిర్వహించి 108 ప్రమిదలతో మహిళలు జ్యోతి ప్రజ్వలన చేయగా, పురోహితులు అష్టోత్తర శతనామార్చన నిర్వహిస్తుండగా, ఓం శ్రీ రామాయ నమః, ఓం శ్రీ గోదా వర్యై నమః అంటూ భక్తులు శ్రీరామునికి, గోదావరి మాతకు జేజేలు పలికారు. అనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, గోదావరి మాతకు దివ్య హారతులు సమర్పించడం జరిగింది. ఆర్ వీరభద్ర శర్మ, ఎన్ సతీష్ రెడ్డి, వెజెండ్ల కార్తిక్, అశోక్ పావని కుటుంబ సభ్యులు గోదావరి మాతకు ప్రసాదం సమర్పించగా భక్తులకు పంపిణీ చేయడం జరిగింది. లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న గోదావరి నదీహారతి లో భక్తులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీరామానుగ్రహముతో, గోదావరి మాత శుభాశీస్సులు పొందాలని నిర్వాహకులు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా ఈరోజు తాండ్ర గ్రామంలో

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**



బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బొట్టే మల్లయ్య ఆధ్వర్యంలో గులాబీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ మరియు కాయితి భూపాల్ రెడ్డి గారు గ్రామ మాజీ సర్పంచ్ సుశీల ఈశ్వర్ మాజీ ఉపసర్పంచ్ మణెమ్మ మైబు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జనగల నరేష్ గారు లింగం నిరంజన్ గారు ఎగిరిశెట్టి అనంత రాములు, ఎం పరుశురాములు గారు ఎం రమేష్ , వెంకట్రాం రెడ్డి గారు కామల్ల అనిల్ గారు యాకూబ్ మరియు ఖాజా గారు తర్నికంటి బాలస్వామి గారు ఎండి రావూఫ్ ఈడుదలపల్లి మల్లేష్ , శ్రీశైలం గారు ముద్ర కొల్లా జంగయ్య గారు తిరుపతయ్య ,సైదులు ,బొల్లె పరశురాములు మరియు రామస్వామి ఇంకా బిఆర్ఎస్ పార్టీ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

# పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి,

- మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 27, 2026:**




పిల్లలు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆఫ్టర్ కేర్ కార్యక్రమానికి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ డి. మధుకర్ ,మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా బాలల భద్రత, రక్షణ వారాన్ని మే 2వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు పైన సోమవారం రోజున చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్ లో ఉన్న పిల్లలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, బ్యాంక్ ఖాతా, జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను వినియోగించుకొని పిల్లలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం వెలుగుతున్న వీధి దీపాలు -- అధికారుల నిర్లక్ష్యంపై కాలనీవాసుల ఆగ్రహం




**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

మా కాలనీలో వీధి విద్యుత్ దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా నిరంతరం వెలుగుతున్నాయి. దీనివల్ల విద్యుత్ వృథా అవుతున్నది మాత్రమే కాకుండా, అదనపు చార్జీలు ఎవరి మీద పడతాయనే ప్రశ్నపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు కాలనీవాసులు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర నిర్లక్ష్యంగా భావిస్తున్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ఈ ధోరణిపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, నిరంతరం వెలుగుతున్న దీపాలను సరిచేసి, విద్యుత్ వృథాను నివారించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని ఎల్బీనగర్ కాలనీ కృపా కాంప్లెక్స్ కాలనీవాసులు కోరుతున్నారు.

# గ్రామ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి.

**సర్పంచ్ మునగపాటి నవీన్.**

**మహేశ్వరం, ఏప్రిల్ 27, జనసముద్రం న్యూస్:**



గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ తెలిపారు. సోమవారం 10 లక్షల గ్రామపంచాయతీ నిధులతో మార్కెట్ సముదాయం వద్ద సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వార్డులో డ్రైనేజీ, సిసి రోడ్లు, మంచినీటి వసతులకు కృషి చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. దశల వారిగా అభివృద్ధి పనులను చేపట్టి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు నడిపిస్తానని ఆయన పేర్కొన్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో మరిన్ని నిధులను తెచ్చి గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని ఆయన పేర్కొన్నారు. అనంతరం రెండు లక్షల జీ.పీ నిధులతో బోర్ వెల్ డ్రిల్లింగ్ మోటార్ పంప్ సెట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జోరల రమేష్ వార్డు సభ్యులు తింగిరి గారి బేబీ, సునీత, కిష్టమ్మ, సంజీవ, ఎస్ కే ఆజామ్, స్వాతి, శాలిని, పరమేష్, శ్రీశైలం, ఆకుల వీరి బాబు, స్వప్న, రూకేష్, రేవెల్ల చంద్రమౌళి, మార్కెట్ డైరెక్టర్ జావేద్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, అంబయ్య యాదవ్, మాజీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్ ముదిరాజ్, ప్రభాకర్, కృష్ణ, కుమార్, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి:-డిండి గోరక్షదళ్

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27: డిండి :-**




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని గోరక్షాదల్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట గోవులతో నిరసన తెలిపి, ఎమ్మార్వో హనుమంత శ్రీనివాస్ గౌడ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు గోరక్షాదళ్ సభ్యులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి మూలస్తంభం,సకల దేవతల నిలయం గోమాత అని తెలిపారు. అటువంటి గోవును ప్రభుత్వాలు జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరారు. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు మనం అందరం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని తెలియజేశారు. గోరక్షణే మన లక్ష్యం – గోమాత గౌరవమే మన ధ్యేయం అనే ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. గోరక్షణకై గళాన్ని బలంగా వినిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లోగో సామ్మన్ ఆహ్వాన్ అభియాన్ సభ్యులు పానుగంటి లక్ష్మీనరసింహ. కాయతి పర్వత్ రెడ్డి,ఏటి కృష్ణ ఎలకుర్తి మల్లేష్,బాదమోని శ్రీనివాస్ గౌడ్,సింకారు సైదాజీ,నల్లగంతుల వెంకటయ్య,వావిళ్ళ అంజి యాదవ్,పున్న దినేష్,గుర్రం సురేష్,సాయి గౌడ్,అంజి.వినోద్, సందీప్,బాను తదితరులు పాల్గొన్నారు.

# మిట్టపల్లి లో ఉచిత వైద్య శిబిరం,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఏప్రిల్ 27,2026:**



జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కరీంనగర్ కు చెందిన సన్ రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఉచిత వైద్య శిబిరాన్ని మిట్టపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ కామెర మనోహర్ ప్రారంభించారు, ఈ సందర్భంగా సర్పంచ్ కామెర మనోహర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అనారోగ్యానికి గురైనప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికిరణ్, సన్ రైజ్ హాస్పటల్ సిబ్బంది, పాల్గొన్నారు

# రాష్ట్ర రథసారథి ఎన్. రామచంద్ర రావు జన్మదిన వేడుకలు వాణి నగర్‌లో ఘనంగా నిర్వహణ




**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

మల్కాజిగిరి వాణినగర్‌లో రాష్ట్ర రథసారథి ఎన్. రామచంద్ర రావు జన్మదిన వేడుకలు డివిజన్ అధ్యక్షుడు సూర్నర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా సామాజిక సేవా భావాన్ని ప్రతిబింబిస్తూ ప్రజలకు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వాసంశెట్టి శ్రీనివాస్, వెంకట్ కిషోర్, గౌలికర్ ఆనంద్, రాంబాబు, గన్న, బాలసుబ్రమణ్యం, బలరాం, మహేష్, వెంకట్ యాదవ్‌తో పాటు డివిజన్, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా కొనసాగాయి.

# కల్వకుర్తి మండల్ వెంకటాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు వెంకటాపూర్ గ్రామంలో




**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు దేశగొని యాదయ్య గౌడ్ గ్రామ సర్పంచ్ పోతుగంటి సుగుణమ్మ రాజు కల్వకుర్తి మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి నరేందర్ జోగు విష్ణు పాండు బాలరాజ్ ఈ కార్యక్రమంలో తదితులు పాల్గొన్నారు

# మే 3వ తేదీన భద్రాచలంలో నిర్వహిస్తున్న హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి.

**జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27 బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం.**







హిందూ సమాజంలో ఐక్యత కొరకు, హిందువుల హక్కులు, ఆత్మగౌరవం పరిరక్షణ కొరకు, హిందూ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు హిందూ సమ్మేళనం నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా హిందూ సమ్మేళనం క్యాలెండర్ను నిర్వాహకులు విడుదల చేశారు. మే 3వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు 5 గంటలకు భద్రాచలం జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్న ఈ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని, ఉత్సవ కమిటీ అధ్యక్షులు శ్రీ పాకాల. దుర్గాప్రసాద్ విజ్ఞప్తి చేశారు. హిందూ సమ్మేళనం జయప్రదం చేయడం కోసం నిర్వహించిన సమావేశంలో అహోబిలం మఠం కృష్ణ చైతన్య, కుంజ ధర్మా, శివ నాగ స్వామి, నాగభూషణం శాస్త్రి, ఎం.వి సుబ్రహ్మణ్యం, గోపి, జి శ్రీధర్ తదితరులు పాల్గొని హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయడానికి సహకరించాలని హైందవ సమాజానికి విజ్ఞప్తి చేశారు.

# గోమాతను దేశ మాతగా, ఆరాధ్యనీయ దేశ దేవతగా ప్రకటించాలని ఎం ఆర్ ఓ కు వినతి పత్రం

- ప్రత్యేక గో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి
- శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ ఛైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి



గో ఆరాధన దినోత్సవంలో భాగంగా ఎం ఆర్ ఓ కు వినతిపత్రం ఇచ్చిన శ్రీ కృష్ణ గోశాల ట్రస్ట్ ఛైర్మన్ అయ్యన్న గారి హరి కృష్ణా రెడ్డి . ఈ సందర్భంగా శ్రీకృష్ణ ట్రస్ట్ ఛైర్మన్, సభ్యులు మాట్లాడుతూ గోవును దేశమాతగా,ఆరాధ్య నీయ దేశ దేవతగా వెంటనే ప్రకటించి,గో సేవ కొరకు ఛట్టం తెచ్చి,ప్రత్యేకంగా గో సేవ మంత్రిత్వ శాఖకు ఏర్పాటు చేయాలని శ్రీకృష్ణ గోశాల ట్రస్ట్ ఛైర్మెన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి కోరారు.సోమవారం ఏప్రిల్27 వతేదీని గోఆరాధన దినోత్సవం పురస్కరించుకొని దేశ వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాల్లో వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని మండల రెవెన్యూ అధికారి (తహాశీల్దార్) రాచకట్ల సురేష్ కు సంతకాల సేకరణ తో మరియు పలు డిమాండ్ల తో కూడిన దేశ ప్రథమ పౌరురాలు గౌరవనీయ రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ , గౌరవ ప్రధానమంత్రి వర్యులు శ్రీ నరేంద్ర మోడీ కి,గౌరవ తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా కి ,గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి కి ప్రాతినిథ్యం చేస్తూ వినతిపత్రాలు అందచేయడం జరిగినది. ఇందులో ప్రముఖంగా గోవధను నిషేధించడం,1977 సెక్షన్ 5,6,8,11 లను కఠీనంగా అమలు చేయడం,ప్రతి జిల్లా కేంద్రంలో ,మరియు గ్రామ గ్రామాన గోశాలల ఏర్పాటు చేయడం,గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించడం గోమూత్రం గోమయం (గోపేడ) ల లో ఉన్న ఔషద గుణాలు శాస్త్రీయంగా నిరూపితమయినందున రీసెర్చ్ సంస్థలను ఏర్పాటు చేసి విస్తృతం చేయడం,గోశాలలకు మరియు పశుగ్రాసం కొరకు ప్రభుత్వం భూమిని కేటాయించడం, పంచగవ్య ఉత్పాదనల కోసం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చెయడం ,దేశీ గోరక్షణకు చర్యలు తీసుకొని ఇంటింటికి గోవు ను అందించేలా చర్యలు తీసుకోవాలని మధ్యాహ్న బోజనములో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో ని విద్యార్థులకు పాలు, నెయ్యి అందించాలని పలు కీలక అంశాలతో కూడిన డిమాండ్లను పొందుపరుస్తూ ప్రాతినిథ్యం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ అయ్యన్నగారి హరికృష్ణా రెడ్డి,ఇల్లంతకుంట సర్పంచ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు మామిడి రాజు,మాజీ సర్పంచ్ ట్రస్ట్ సంయుక్త కార్యదర్శి కూనబోయిన బాలరాజు, ట్రస్ట్ సభ్యులు నారెడ్డి కిషోర్ రెడ్డి, నారెడ్డి మహేందర్ రెడ్డి, చక్రధర్ రెడ్డి, కీసరి కనుకయ్య, పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్, అనిల్ సుధాకర్ రెడ్డి, ఎర్రోజు గోపాల్ చారి, బాలనాగచారి, బాబు, ప్రభాకర్,గోసేవకులు పాల్గొన్నారు..

# ముమ్మాటికి తెలంగాణ సాధించింది కేసీఆర్.





జాతీయ పార్టీల నాయకులు ఎన్ని ప్రగల్బాలు పలికిన 60 ఏళ్ల గోస తీర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ అని మలిదశ ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి పడిగేలా రాజేశ్వరరావు అన్నారు సోమవారం సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో బారాస ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగరవేసిన అనంతరం మాట్లాడుతూ పై విధంగా అన్నారు 14 ఏళ్లుగా మొక్కవోని ధైర్యంతో ఉద్యమాన్ని నడిపించి జాతీయ పార్టీల మెడల్వంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు రాజకీయ పబ్బం కోసం ప్రతిపక్షాలు ఏదో ప్రగాల్బాలు పలికిన ప్రజలకు వాస్తవాలు తెలిసేన అన్నారు తెలంగాణ సాధించడమే కాకుండా అన్ని రంగాల్లో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపి తెలంగాణ ప్రజల ముఖంలో సంతోషాన్ని చూసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు గతంలో వ్యవసాయం దండుగాని మాట్లాడిన నాయకుల మాటలను తలకిందులు చేసి వ్యవసాయాన్ని పండుగగా మార్చి తెలంగాణ రైతాంగంలో ఆనందాన్ని కల్పించిన నాయకుడు కేసీఆర్ అన్నారు 24 గంటల కరెంటు వ్యవసాయానికి ఇచ్చిన వ్యక్తి కేసీఆర్ అన్నారు రాష్ట్రాన్ని సాధించడం ముఖ్యం కాదని దాన్ని దేశంలోనే మొదటి స్థానంలో నిలపడానికి ఆయన చేసిన కృషి ఎన్నడు మరువలేమన్నారు ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి కాంగ్రెస్ బిజెపి నాయకులు మాట్లాడితే బాగుంటుందన్నారు లేకపోతే తెలంగాణ ప్రజలతో ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం 2001లో ఉద్యమంలో పాల్గొన్న పలువురికి శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గైన శ్రీనివాస్ ఉప సర్పంచ్ దానే రాజయ్య మాజీ ఎంపీపీ అనసూయ రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దత్తు రావు మాజీ అధ్యక్షుడు కిషన్ రావు వాడు సభ్యులు ముగ్గం సాయిలు తిమోజి వాడి మాజీ సర్పంచ్ మోహన్ రావు పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు భూమిరెడ్డి దత్తు రావు మోహన్ రావు సాకలి భాస్కర్ నరేష్ సాయా హుస్సేన్ గొల్ల స్వామి సంగం లింగం శంకర్రావు రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# పిల్లలు చదువు, ఆటల్లో రాణించాలి

- సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- పిల్లలకు ఆటల పోటీల పరికరాల పంపిణీ



పిల్లలు చదువు.. ఆటల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణలో భాగంగా బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాలు తంగళ్లపల్లి మండలం మండేపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ ఆద్వర్యంలో సోమవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులకు ఆటల పరికరాలు, వాలీ బాల్ లు పంపిణీ చేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థుల నృత్యం ఆలోచింపజేసింది.అంగన్వాడీ కేంద్రానికి పిల్లల ఎందరు వస్తున్నారు?రోజు పోషకాహారం ఇస్తున్నారా కలెక్టర్ ఆరా తీశారు? షి టీమ్ నంబర్ 87126 56425, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, టెలీ మానస్ 14416 హెల్ప్ లైన్ పై వివరించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు . పిల్లల భద్రత.. అభివృద్ధి బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్లదని పేర్కొన్నారు. పిల్లలు నిర్భయంగా మాట్లాడాలని తెలిపారు. తమకు నచ్చిన ఆటలు ఆడాలని, కచ్చితంగా చదవాలని తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని సూచించారు. వేసవి సెలవుల్లో ఇంట్లో తల్లికి సహాయం చేయాలని, తండ్రి వృత్తిని పరిశీలిస్తూ.. సహాయం చేయాలని వివరించారు ప్రతి విద్యార్థి ఉన్నత విద్యాబ్యాసం చేయాలని, ఏదైనా కొలువు సాధించాలని ఆకాంక్షించారు. ఎక్కువ శాతం హెల్మెట్ లేకుండా వెళ్తుండడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వెల్లడించారు. తమ ఇంట్లో ద్విచక్ర వాహనం ఉన్న వారు హెల్మెట్ ధరించి బయటికి వెళ్లేలా.. కుటుంబ సభ్యులు సూచించాలని తెలిపారు. తమ, కుటుంబ రక్షణ కోసం హెల్మెట్ తీసుకోవాలని సూచించారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. కోడి గుడ్లు, బాలామృతం, స్నాక్స్, పాలు పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. చదివే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పిల్లలకు తినడం, ఆడుకోవడం ఇతర అంశాల్లో రాణిస్తారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఆక్వాగార్డ్ నీటి శుద్ధి యంత్రాలు, ఆట పరికరాలు పంపిణీ చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.

ఆర్ బీ ఎస్ కే వాహనాలు ద్వారా పిల్లలను హాస్పిటల్ తీసుకువెళ్తారని వివరించారు. పిల్లలను దత్తత ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చేసుకోవాలని, పూర్తి వివరాలు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు, యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, దీంతో తాము అనుకున్న లక్ష్యం సులువుగా చేరుకుంటారని పేర్కొన్నారు. డ్రగ్స్ కు బానిస అయితే శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టపోతారని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రాచారి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం,జిల్లా వైద్యాధికారి రజిత, తహసిల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, సర్పంచ్ సాగర్, సీడీపీఓ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల పోరాటానికి విజయదీపం..

## శంకర్ గౌడ్ బలిదానం...



తెలంగాణలో ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ బలిదానం సమ్మెను మలుపుతిప్పిన ఘటనగా నిలిచిందని జిల్లా జై గౌడ ఉద్యమం అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆయన చేసిన ప్రాణత్యాగం ప్రభుత్వం స్పందించేలా చేసి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి దారితీసింది. శంకర్ గౌడ్ మరణం తర్వాత కార్మికుల్లో ఉద్భవించిన ఆగ్రహం, నిరసనలు ప్రభుత్వాన్ని చర్చలకు రప్పించాయి. ఫలితంగా కార్మికుల డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు వెలువడినట్లు సమాచారం. అయితే, ఈ విజయానికి మూలమైన శంకర్ గౌడ్ కుటుంబం తీవ్ర విషాదంలో మగ్గుతోంది. వారి భవిష్యత్తుకు అండగా నిలవాలని జై గౌడ ఉద్యమం కార్మిక వర్గానికి పిలుపునిస్తోందని అన్నారు.

# ప్రాణాలను కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలి..

- సకాలంలో రక్తం దొరకంగా ఇబ్బందుల్లో తల సేనియా వ్యాధి చిన్నారులు..
- చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం జీవితాంతం అవసరం..
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 మందికి పైగా తల సేమియా బాధిత చిన్నారులు..
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న రెండు సంవత్సరాల వయసు కలిగిన చిన్నారి వేదంశ్ (2) ఏ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో నిజామాబాద్ బ్లడ్ బ్యాంక్,తల సేమియా సొసైటీ నిర్వాహకులు బట్టు బరద్వాజ్ సహకారంతో రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని,తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారుల తల్లిదండ్రులు రక్త కొరతతో ఇబ్బంది పడవద్దని వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడం కోసం ఎల్లవేళలా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),రెడ్ క్రాస్ సొసైటీ సిద్ధంగా ఉందని తెలియజేశారు.చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం రక్తదాతలు రక్తదానానికి ముందుకు రావాలని వేసవికాలం కావడంతో రక్త కొరత వలన బ్లడ్ బ్యాంకుల్లో నిలువలు తగ్గిపోయాయని అన్నారు.తల సేమియా బాధిత చిన్నారుల తల్లిదండ్రులు తమను సంప్రదించినట్లయితే వారికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని తెలియజేశారు.సకాలంలో రక్తాన్ని అందజేసిన నిర్వాహకులు బట్టు భరద్వాజ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

- గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 36 ఫిర్యాదులు స్వీకరణ : జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సోమవారం రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.....ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



రాజంపేట మండలంలోని అరగొండ గ్రామంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించారు. మార్క్‌ఫెడ్ ఎండీతో మాట్లాడి రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని ఆదేశించారు.ఎమ్మెల్యే సూచనల మేరకు గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ పంటను నేరుగా కేంద్రంలో విక్రయించుకోవచ్చని, దళారులపై ఆధారపడాల్సిన అవసరం లేదని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారుల తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తుల రవి, వార్డు సభ్యుడు క్యారం భాస్కర్, పీఏసీఎస్ సెక్రటరీ సాయిలు, ఏఈవో అఖిలతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం..



రాజంపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారురాలు రంగ అర్చనకు ఇల్లు మంజూరు చేయబడింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అలీ సహకారంతో ఈ ఇల్లు మంజూరైనట్లు తెలిపారు. గృహప్రవేశ కార్యక్రమాన్ని రాజంపేట సర్పంచ్ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా లబ్ధిదారురాలు రంగ అర్చన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి కృతజ్ఞతలు తెలిపారు. పేదల గృహ కలలను నెరవేర్చడంలో ప్రభుత్వం కృషి చేస్తోందని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జుకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు బెస్ట్ చంద్రం, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు దొబ్బల దుర్గం, ఎన్ఎస్‌యూఐ నాయకుడు జమిల్, ఎండోమెంట్ డైరెక్టర్ బిక్షపతి, దొబ్బల ప్రవీణ్, వార్డ్ సభ్యుడు శ్రీకాంత్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.




# రుక్మిణి పేరు తెరపైకి?

ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవిత కథని తెరకెక్కించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో... ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ ఆ చిత్రాన్ని రూపొందించనుంది. అందుకు సంబంధించిన స్క్రిప్ట్ పనులు కొన్ని నెలలుగా జరుగుతున్నాయి. నటీనటుల్ని చిత్రబృందం ఇంకా ఖరారు చేయలేదు కానీ, ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాత్రకి సంబంధించి మొదట సాయిపల్లవి పేరు బలంగా వినిపించింది. ఇప్పుడు రుక్మిణీ వసంత్ పేరు తెరపైకొచ్చింది. సాయిపల్లవి, రుక్మిణీ వసంత్... ఇద్దరూ పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఎన్టీఆర్‌తో కలిసి ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో సినిమా చేస్తోంది రుక్మిణి. ఎం.ఎస్.సుబ్బులక్ష్మి పాత్ర కూడా ఆమెనే వరిస్తుందేమో చూడాలి మరీ!

## జూన్ 25న పెద్ది విడుదల ఖాయం

## దర్శకుడు సానా బుచ్చిబాబు వెల్లడి




రామ్‌చరణ్ హీరోగా నటిస్తున్న 'పెద్ది' చిత్రం విడుదలపై క్లారిటీ వచ్చింది. ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం ఫైనల్‌గా జూన్ 25న విడుదల కానుందని రెండ్రోజులుగా వార్తలు హల్‌చల్ చేస్తున్న సంగతి తెలిసిందే! అయితే దీనిపై దర్శకుడు సాన బుచ్చిబాబు క్లారిటీ ఇచ్చారు. ధనుష్ హీరోగా నటించిన 'కర' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు ఆయన అతిథిగా హాజరయ్యారు. అక్కడ 'పెద్ది రిలీజ్ ఎప్పుడు అని అభిమానులు గోల చేయగా బుచ్చి విడుదల తేదిని ప్రకటించారు. ఎట్టి పరిస్థితుల్లో జూన్ 25 సినిమా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు. దీంతో అభిమానులు కాస్త ఊరట చెందారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో క్రీడా నేపథ్యంలో సాగే చిత్రమిది. ఇందులో చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన రెండు పాటలు దుమ్ము లేపేశాయి. త్వరలో ఓ డ్యూయెట్ రానుంది. ఆ తర్వాత శ్రుతీహాసన్, రామ్‌చరణ్‌పై చిత్రీకరిస్తున్న ప్రత్యేక గీతాన్ని విడుదల చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. షూటింగ్ ఆలస్య, పోస్ట్ ప్రొడక్షన్ పనులు సమయం సరిపోకపోవడం వల్ల విడుదల వాయిదా పడిన సంగతి తెలిసిందే.




# శరవేగంగా కల్కి-2 షూటింగ్

## తమిళ నటుడు శింబు కూడా చేరినట్లు ప్రచారం

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి  చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసి వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించింది.  పురాణాల ఆధారంగా భవిష్యత్ నేపథ్యంలో సాగిన ఈ సినిమా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'కల్కి 2'ను మరింత భారీ స్థాయిలో తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. కథను మరింత లోతుగా, భావోద్వేగపూర్వకంగా తీర్చిదిద్దేందుకు దర్శకుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. మొదటి భాగంలో చూపించిన ప్రపంచాన్ని విస్తరించి, కొత్త పాత్రలు, ఆసక్తికరమైన మలుపులతో సీక్వెల్‌ను రూపొందించాలని ప్లాన్ చేస్తున్నారు. తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం ఈ సీక్వెల్‌లో ఒక పవర్‌ఫుల్ స్పెషల్ పాత్ర ఉండబోతుందని, అది క్లైమాక్స్‌లో కీలకంగా మారుతుందని టాక్. ఆ పాత్ర కోసం తమిళ స్టార్ హీరో శింబును సంప్రదించినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయన ఈ సినిమాలో నటిస్తే తమిళ మార్కెట్‌లో సినిమాకు మరింత బలం చేకూరే అవకాశముందని అంటున్నారు. మొదటి భాగం చివర్లో ప్రభాస్ పాత్రను కర్ణుడిగా చూపిస్తూ మేకర్స్ ఇచ్చిన ట్విస్ట్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. దీంతో సీక్వెల్‌పై ఆసక్తి మరింత పెరిగింది. ఈసారి కథ ప్రధానంగా కర్ణుడి గతం, అతని గాథ, తిరిగి రావడం వంటి అంశాలపై నడుస్తుందని సమాచారం. బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొంటున్నారు. ఆయన మళ్లీ అశ్వత్థామ పాత్రలో కనిపించనున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతుండగా, బిజీ షెడ్యూల్ కారణంగా అభిమానులను కలవలేకపోయానని ఆయన తెలిపారు. ప్రభాస్ కూడా త్వరలో షూటింగ్‌లో చేరనున్నారని సమాచారం.ఇక మరో ముఖ్య ఆకర్షణగా కమల్ హాసన్ కూడా ఈ సీక్వెల్‌లో కనిపించనున్నారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ చాలా ఏళ్ల తర్వాత మళ్లీ కలిసి నటిస్తుండడం విశేషం. ఇక ఈ సినిమాలో దుల్కర్ సల్మాన్, జేడీ చక్రవర్తి కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు సమాచారం. దీంతో 'కల్కి 2'కు భారీ తారాగణం సిద్ధమవుతోంది.







## చీన్ టపాక్ డుం డుం ..సినిమా టైటిల్

## గవిరెడ్డి శ్రీనివాస్ హీరోగా కొత్త చిత్రం

చీన్ టపాక్ డుం డుం' అనే వినూత్నమైన టైటిల్‌తో ఓ కొత్త తెలుగు సినిమా ప్రారంభమైంది. 'శుభం' సినిమా, 'కుమారి శ్రీమతి' వంటి వెబ్ సిరీస్‌ల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న గవిరెడ్డి శ్రీనివాస్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు వినోదాన్ని పంచేలా ఉండనుందని చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమా ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలువురు సినీ ప్రముఖులు హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు నటి సమంత క్లాప్ కొట్టగా, దర్శకుడు గోపిచంద్ మలినేని తొలి షాట్‌ను డైరెక్ట్ చేశారు. మల్లిడి వశిష్ట కెమెరా ఆన్ చేయగా, నందిని రెడ్డి, బీవీఎస్ రవి, గౌతమి కలిసి స్క్రిప్ట్‌ను అందించి చిత్రాన్ని ప్రారంభించారు.

ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి 'విలేజ్ టాకీస్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇది ఆయనకు నిర్మాతగా తొలి సినిమా కావడం విశేషం. సినిమాకు వై.ఎన్ లోహిత్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్‌గా బ్రిగిడా సాగా నటిస్తుండగా, దువ్వాడ మాధురి ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే, ఆర్ట్ డైరెక్టర్‌గా ఏ.ఎస్. ప్రకాష్ పనిచేస్తున్నారు. సినిమాటోగ్రఫీ బాధ్యతలను సెంథిల్ కుమార్ నిర్వహిస్తున్నారు.సంగీతాన్ని పీఆర్ మ్యూజిక్ అందిస్తుండగా, పాటలను తిరుపతి జావానా రాస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను దివ్య తేజస్వి, విక్రమ్ కుమార్ కె, నాగ్ ట్రైల్‌బ్లేజర్, ఏకలవ్య కలిసి సిద్ధం చేశారు. ఇప్పటికే నర్సీపట్నం, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఆగస్టు నెలలో సినిమాను విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. వినోదభరితమైన కథ, నవ్వులు పంచే సన్నివేశాలతో 'చీన్ టపాక్ డుం డుం' ప్రేక్షకులను అలరించనుందని యూనిట్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. కాగా, దువ్వాడ మాధురి ప్రయాణం ఎప్పుడూ చర్చనీయాంశంగానే కొనసాగుతోంది. క్లాసికల్ డ్యాన్సర్‌గా, బిజినెస్ ఉమెన్‌గా గుర్తింపు పొందిన ఆమె, వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌తో ఉన్న సంబంధం కారణంగా విస్తృతంగా వార్తల్లో నిలిచారు.



## కార్తీతో బోయపాటి మూవీ

## చిత్రపరిశ్రమలో పుకార్ల షికారు

టాలీవుడ్‌లో 'మాస్ సినిమాల చిరునామా'గా  ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బోయపాటి శ్రీను, స్క్రీన్ మీద హీరోని ఎంత పవర్‌ఫుల్‌గా చూపించవచ్చో, విలన్‌ను ఎంత భయంకరంగా సృష్టించవచ్చో.. బోయపాటి సినిమాలను చూస్తే అర్థమవుతుంది. కేవలం ఫైట్లు, రక్తం మాత్రమే కాకుండా, ప్రేక్షకుడి నరాల్లో రక్తం ఉడికేలా చేసే హై-వోల్టేజ్ ఎలివేషన్లు ఆయన సొంతం. ఒక సాధారణ కథను కూడా తనదైన మేకింగ్ స్టైల్‌తో వెండితెరపై ఒక విజువల్ వండర్‌గా మార్చడంలో ఆయన దిట్ట. మొదటి సినిమా నుండి మొన్నటి 'అఖండ-2' వరకు ఆయన ఎంచుకునే యాక్షన్ సీక్వెన్స్, డైలాగ్ డెలివరీలో ఒక ప్రత్యేకమైన 'బోయపాటి మార్క్' స్పష్టంగా కనిపిస్తుంది. అయితే, అఖండ-2 తర్వాత ఆయన ఎవరితో జతకట్టబోతున్నారనే విషయంపై గత కొద్ది రోజులుగా ఇండస్ట్రీ వర్గాల్లో ఆసక్తికర చర్చ నడుస్తోంది. మొదట ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో సరైనోడు-2 సినిమా ఉంటుందని ప్రచారం జరిగినప్పటికీ, వివిధ కారణాల వల్ల అది పట్టాలెక్క లేదు. ఆ తర్వాత బాలీవుడ్ హీరోలతో సినిమా ఉంటుందని వార్తలు వచ్చినా, అవి కేవలం పుకార్లుగానే మిగిలిపోయాయి. తాజాగా, కోలీవుడ్ స్టార్ హీరో కార్తీ పేరు తెరపైకి రావడంతో సినీ ప్రియుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. తెలుగు, తమిళ భాషల్లో మంచి ఫ్యాన్ బేస్ ఉన్న హీరో కార్తీ కి మాస్ యాక్షన్ సినిమాలంటే మక్కువ ఎక్కువే. మరోవైపు బోయపాటి శ్రీను తనదైన శైలిలో హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాలను వెండితెరపై ఆవిష్కరించడంలో దిట్ట. వీరిద్దరి కలయికలో సినిమా వస్తుందనే వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో 'టాక్ ఆఫ్ ది టౌన్'గా మారింది. కార్తీ ఇమేజ్‌కు సరిపడే పక్కా మాస్ కథను బోయపాటి ఇప్పటికే సిద్ధం చేశారని, ఈ ప్రాజెక్ట్ గనుక ఓకే అయితే సౌత్ ఇండియాలో ఇదొక భారీ క్రేజీ కాంబినేషన్ అవుతుందని ఇన్‌సైడ్ టాక్ వినిపిస్తోంది. సాధారణంగా బోయపాటి సినిమాల్లో హీరోల ఎలివేషన్స్, యాక్షన్ సీక్వెన్స్ పీక్స్‌లో ఉంటాయి. కార్తీ కూడా ప్రయోగాత్మక సినిమాలతో పాటు కమర్షియల్ ఎంటర్‌టైనర్లలో తనదైన ముద్ర వేశారు. తెలుగు మార్కెట్‌పై పట్టు పెంచుకుంటున్న కార్తీకి, బోయపాటి మాస్ ఇమేజ్ తోడైతే బాక్సాఫీస్ వద్ద రికార్డులు తిరగరాయడం ఖాయం అని అంటున్నారు.

# ధనుష్‌తో మరోమారు వెంకీ అట్లూరి జత



తమిళ నటుడు ధనుష్‌తో 'సార్' సినిమా తీసి విజయం అందుకున్నారు తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరి. అప్పటి నుంచి వీరిద్దరి మధ్య బంధం బలపడింది. ధనుష్ నటించిన ఏ సినిమా తెలుగులో విడుదలైనా వెంకీ అట్లూరి ప్రమోషన్స్‌లో భాగమవుతున్నారు. 'సార్' కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని చాలాకాలంగా టాక్ నడుస్తోంది. ఈ రూమర్స్ నిజమేనని స్పష్టమైంది.  హైదరాబాద్‌లో జరిగిన 'కర' ప్రీరిలీజ్ ఈవెంట్‌కు వెంకీ అట్లూరి గెస్ట్‌గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధనుష్ వెంకీని ఉద్దేశించి మాట్లాడుతూ 'చివరి నిమిషంలో పిలిచినా వచ్చినందుకు థ్యాంక్స్. మీరు నాకు బ్రదర్‌లాంటివారు. 'సార్' లాంటి మంచి చిత్రాన్ని నాకు ఇచ్చారు. 'సార్' తర్వాత మీరో కథ నెరేట్ చేసి.. అదృశ్యమయ్యారు. ఆ కథను సంపూర్ణంగా తీసుకురండి. సినిమా చేయడానికి నేను రెడీగా ఉన్నా. మీ సక్సెస్‌కు చాలా ఆనందిస్తున్నా. మీ గత చిత్రం 'లక్కీ భాస్కర్' చాలా నచ్చింది. మీ రాబోయే సినిమా 'విశ్వనాథ్ అండ్ సన్స్' కు కూడా శుభాకాంక్షలు' అని అన్నారు. ధనుష్ నటించిన 'కర' సినిమా ఈ నెల 30న విడుదల కానుంది.

## మంటల్లో కాలిన మహిళ మృతదేహంపై పోలీసులు కేసు నమోదు



**నెల్లూరు, ఏప్రిల్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని చందనమూడి గ్రామానికి చెందిన అంబూరు సుజాత (36) అనుమానాస్పదంగా మంటల్లో కాలిన సంఘటన ఆ గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ఈ విషాద సంఘటనపై దొరవారి సత్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళ మృతి వివరాల మేరకు రాత్రివేళ మిద్దెపై నిద్రిస్తోంది, కొంత సమయానికి కేకలు వినిపించడంతో మంటలు అంటుకున్న సుజాత ను చూసిన కుమారుడు, గ్రామస్తులు మంటలను అదుపు చేసి వైద్య సేవలను సులూరుపేట కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందింది. ఈ ప్రమాదం జరిగిన తీరు గ్రామ ప్రజలకు పలు అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ సంఘటనపై జరిగిన వివరాలను దర్యాప్తు చేసేందుకు కేసు నమోదు చేసి పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది హత్యా! ఆత్మహత్యా అనే అనుమానాలను వ్యక్త పరుస్తున్నారు.

## కళాశాల బస్సుకు తప్పిన ప్రమాదం.. ఊపిరి పీల్చుకున్న విద్యార్థులు

**నెల్లూరు, ఏప్రిల్ 27. జనసముద్రం జిల్లా ప్రతినిధి.**




నాయుడుపేట- తిరుపతి 71వ జాతీయ clరహదారిపై తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. సోమవారం పెళ్లకూరు మండల పరిధిలోని పెన్నేపల్లి గ్రామ సమీపం వద్ద ఎన్.బి.కె.ఆర్ ఇంజనీరింగ్ విద్యాసంస్థల బస్సు ప్రమాదవశాత్తు రోడ్డు మధ్య ఉన్న ఐరన్ డివైడర్లపై దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 42 మంది విద్యార్థులు ప్రయాణిస్తున్న వారు కేకలు పెట్టారు. ఈ సంఘటనలో ఏ ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

కాళహస్తి వైపు నుండి నాయుడుపేట వైపు వస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆరు లైన్ల విశాలమైన రోడ్డు ఉన్నప్పటికీ తరచూ వాహనాల ప్రమాదపారిన పడడానికి కారణాలు అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణాలుగా తెలుస్తున్నాయి.

## సోమవారం సాయంత్రం లోపల జిల్లాకు 47 లోడ్ల డీజిల్ అందుతుంది.

**- జిల్లా కు 148 లోడ్ల డీజిల్ మంజూరు.**
**- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు.**
**- జిల్లాలో డీజిల్ నిల్వలు సరిపడా ఉన్నాయి. ప్రజలు బయాందోళనలు చెందవద్దు..... జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**నెల్లూరు, ఏప్రిల్ 27, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

జిల్లాలో డీజిల్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఈ విషయమై ప్రజలు బయాందోళనలు చెందవద్దు అని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా విజ్ఞప్తి చేసారు.

సోమవారం జిల్లాలో డీజిల్ నిల్వలపై జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 271 డీజిల్ అవుట్ లెట్లు ఉన్నాయని, వాటిలో 40 షాపులలో కొంత తక్కువనిల్వలు ఉన్నాయన్నారు. ప్రముఖ ఆయిల్ కంపినీలు అయిన ఐ.ఒ.సి.యల్, బి.పి.సి.యల్, అరియు హెచ్.పి.సి.యల్ యాజమాన్యాలవారితో చర్చించడం జరిగిందన్నారు. జిల్లాకు 148 లోడ్ల డీజిల్ మంజూరు కాగా ఈ రోజు సాయంత్రం 5 గంటల లోపు 47 లోడ్ల డీజిల్ జిల్లాకు చ్చేరుకొంతుందని అన్నారు. రవాణా విషయములో జాప్య నివారణకై జిల్లా యస్.పి తో చర్చించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు ముఖ్యంగా 3 ప్రాంతాలు నుండి అనగా కృష్ణ పట్నం పోర్టు, కడప మరియు చిత్తూరు నుండి డీజిల్ అందుతుంది అని అన్నారు. ఈ విషయమై ప్రజాలు బయాదోళనలు చెందవద్దని, జిల్లా సమృద్ధిగా నిల్వలు ఉన్నాయన్నారు. డిజిల్ ఆయిల్ నల్ల బజారు లో అమ్మినా లేదా నిబందనలు పాటించని వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయాన తెలిపారు.వారి సాగు, రొయ్యల సాగుకు సరిపడా డీజిల్ అందించడం జరుగుతుందని దాని కొరకై ప్రతి షాపు దగ్గర ఒక వి.ఆర్.ఓ మరియు హోం గార్డును తగు ఆధార్ కార్డులు పరిశీలనకై ఉంచడం జరిగిందని తెలిపారు.

## శ్రీ వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట & ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి





**రామాపురం జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

మండలంలోని ,రాచపల్లి గ్రామంలోని వడ్డేపల్లిలో శ్రీ వినాయక స్వామి ఊరేగింపు మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేవాలయాలు గ్రామీణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. నూతన ఆలయ నిర్మాణంతో గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి,చెన్న కృష్ణా రెడ్డి,లయన్ మహమ్మద్ మరియు మండల టిడిపి నాయకులు స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వలక్ష్యం నరసాపురం ఎమ్మెల్యే నాయకర్







**నరసాపురం ఏప్రిల్ 27**
**జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం కెపి పాలెం సౌత్ గ్రామంలో నూతనంగా నిర్మించిన 60 కిలో లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఈ రోజు ఉదయం ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా తాగునీటి సమస్యతో ఈ గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా వేగంగా చురుగ్గా పనిచేస్తుంద తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.29 లక్షల నిధులు మంజూరు చేసి ఈ వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తి చేసి గ్రామానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారం అందించామని పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పనలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజేపి నాయకులు కార్యకర్తలు వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు, ఏప్రిల్ 27, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు ఎమ్మెల్యే మరియు టీటీడీ బోర్డు సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు ఈరోజు తిరుమల ఏడు కొండలవాడిని దర్శించుకొని స్వామివారి ఆశీస్సులు అందుకొన్నారు.

శ్రీవారిని సేవలో పాల్గొనేందుకు విచ్చేసిన వేమిరెడ్డి దంపతులకు ఆలయ అధికారులు మరియు అర్చకులు ఆలయ మర్యాదలతో అపూర్వ స్వాగతం పలికారు.

దర్శనానంతరంవారికీవేద పండితులు వేదాశీర్వచనం అందించగాఅధికారులుస్వామివారి తీర్థప్రసాదాలను, అందజేశారు.





స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేమిరెడ్డిదంపతులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## డీజిల్ కొరత రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27**

అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలంలో డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. గత కొన్ని రోజులుగా మండలంలోని పెట్రోల్ బంకుల్లో డీజిల్ సరఫరా సరిగా లేకపోవడంతో వాహనదారులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బంకుల వద్ద "నో స్టాక్" బోర్డులు కనిపించడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

డీజిల్ కోసం రైతులు క్యాన్లతో బంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా సాగు పనులు, పంట కోత సమయంలో డీజిల్ కొరత రావడంతో వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయి.

రాష్ట్రవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి ఉండడంతో పంటలపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొందరు భవిష్యత్తులో కొరత పెరుగుతుందనే భయంతో ఎక్కువగా డీజిల్ నిల్వ చేసుకోవడం వల్ల సమస్య మరింత తీవ్రమవుతోంది.

డీజిల్ సరఫరాలో అంతరాయం రావడానికి సరఫరా వ్యవస్థలో సమస్యలు, ఆయిల్ కంపెనీల నుంచి సరుకు ఆలస్యం, ప్రైవేట్ సంస్థల సరఫరా నిలిపివేత వంటి కారణాలు ఉన్నాయని సమాచారం.

ప్రభుత్వం రైతులకు ప్రాధాన్యతగా డీజిల్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులు భావిస్తున్నారు.

స్థానిక ప్రజలు, రైతులు వెంటనే డీజిల్ సరఫరా పునరుద్ధరించాలని కోరుతున్నారు. లేకపోతే వ్యవసాయం, రవాణా రంగాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## కాకాని రామ్మోహన్ రావుకు నివాళులు అర్పించిన.. .కాకాని ఆశయ సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ కాకాని తరుణ్

**- మాజీమంత్రి మరియు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కాకాని వెంకటరత్నం తనయుడు కాకాని రామ్మోహన్ రావు 21వ వర్ధంతి నేడు**
**- పేద ప్రజలకు పండ్లు పంపిణీ చేసిన కాకాని తరుణ్**

**27-04-2026: జనసముద్రం న్యూస్ , విజయవాడ ప్రతినిధి ,ఎన్టీఆర్ జిల్లా ,విజయవాడ**

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ :- దివంగత శ్రీ కాకాని రామోహన్ రావు 21వ వర్ధంతిని పురస్కరించుకుని, 2026 ఏప్రిల్ 27న, కాకాని ఆసయ సాధన సమితి పేద ప్రజలతో కలిసి విజయవాడలోని కాకాని సర్కిల్ వద్ద నిరుపేదలకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, కాకాని రామోహన్ రావు కుమారుడు మరియు ఖూబూ ఛైర్మన్ అయిన డాక్టర్ తరుణ్ కాకాని మాట్లాడుతూ, దివంగత కాకాని వెంకటరత్నం, కాకాని రామ్ మోహన్ రావు మరియు తరుణ్ కాకానితో కూడిన ప్రస్తుత తరం, కాకాని వారసులు ప్రజా సేవలో నిరంతరం ముందున్నారని వ్యాఖ్యానించారు.

గత దశాబ్ద కాలంగా, ఎన్టీఆర్ మరియు కృష్ణా జిల్లా పరిపాలనతో కలిసి కేఏఎస్ఎస్ (కె .ఏ .ఎస్ .ఎస్) సంస్థ బుడమేరు వరద బాధితుల కోసం సీఎం సహాయ నిధికి విరాళం ఇవ్వడం, బందర్ రోడ్డులోని కాకాని లైబ్రరీకి ఏసీ, వాటర్ కూలర్, డిస్‌ప్లే బోర్డులు, కంప్యూటర్లు వంటి నిత్యావసర వస్తువులను అందించడం,జి. కొండూరులోని ఎస్సీ గురుకులానికి పరుపులు విరాళంగా ఇవ్వడం, ప్రతి సంవత్సరం కీలక కూడళ్లలో చలివేంద్రం నీటి, మజ్జిగ పాయింట్లను ఏర్పాటు చేయడం, బెంజ్ సర్కిల్ వద్ద కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని సొంత నిధులతో పునరుద్ధరించడం వంటి అనేక ఇతర సేవా కార్యక్రమాలలో నిమగ్నమై ఉందని ఆయన గుర్తు చేశారు.





## మహాభారతం పురాతన భారతీయ ఇతిహాసం డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**27-04-2026: జనసముద్రం న్యూస్ ,**

మహాభారతం పురాతన భారతీయ ఇతిహాసం అని కొనియాడారు నియోజకవర్గ టిడిపి నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి .రామాపురం మండలం కేంద్రంలోని నల్లగుట్టపల్లికి చెందిన రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాభారతం కార్యక్రమంలో ఆయన అతిథిగా హాజరై మండల టిడిపి శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి కార్యక్రమానికి హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సైన్స్ కాలంలో ను మహాభారతం కు ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందన్నారు. సంప్రదాయాలు,వ్యక్తిత్వం,భక్తి భావం పెంపొందేం దుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అన్నారు.





మండల టిడిపి నాయకులు మహాభారతం నందు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా భక్తులకు అన్నదానం చేసిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ..ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి,రమేష్ రెడ్డి, ఆగ్రో వెంకట్రాంరెడ్డి,చెన్న కృష్ణారెడ్డి , రంగా రెడ్డి,సహదేవరెడ్డి,శివారెడ్డి, శివయ్య మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఆకలి కేకలు జీతాలు కోసం లేఖ సి ఎం ఓ హెచ్కి జివిఎంసి పారిశుద్ధ్యం కార్మికులు

**జనసముద్రం న్యూస్, జీవియంసి గాంధీ పార్క్,విశాఖపట్నం,ఏప్రిల్28,**

క్లాప్ ఆటో లోడర్స్, కాంట్రాక్టు వర్కర్స్, ప్యాకేజీ, బదిలీ పారిశుద్ధ్యం కార్మికులు జివిఎంసి లో 2000 మంది కి గత 4 నెలలు నుండి 10 నెలలు గా వేతనాలు చెల్లించ లేదు. బకాయి జీతాలు చెల్లింపు మరియు జీవో ప్రకారం కనీస వేతనం, పి ఎఫ్, ఈఎస్ఐ లను అమలు కొరకు వెంటనే చర్యలు తీసుకోవాలని, ప్రతి నెల నిర్ణయిత తేదికి వేతనాలు చెల్లింపు కొరకు ఒక ఎస్టాబ్లిష్మెంట్ ఏర్పాటు చేయాలని జివిఎంసి 8 జోన్లో కార్మికులు వైజాగ్ గాంధీ విగ్రహం పార్కు, ధర్నా చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జరిగింది. జిల్లా వ్యాప్తంగా జివిఎంసి లో జీతాలు సమస్య తీవ్రంగా ఉన్న ప్రభుత్వం పట్టించుకోకుండా, జివిఎంసిలో డైలీ వేజ్ 450/- చొప్పున కొత్త వాళ్ళని భర్తీ చేస్తున్నారు. ఏ జీవో నెంబర్ వర్తిస్తుందో అర్థం కావడం లేదు అని గౌరవ అధ్యక్షులు పి. వెంకట రెడ్డి అన్నారు. అలాగే టి. నూక రాజు అధ్యక్షులు మాట్లాడుతూ, క్లాప్ ఆటో లోడర్స్ గల్లీలో పెట్టి అపోస్ వర్కర్స్ తో క్లాప్ ఆటో వ్యాన్లో పనిచేయించడం సరికాదన్నరు. మే ఫస్ట్ లోపు జీతాలు చెల్లించకపోతే మరో సమ్మె తప్పదు అని హెచ్చరించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి





జివిఎంసి హెల్త్ చీఫ్ మెడికల్ ఆఫీసర్కి వినతి పత్రం సమర్పించారు. ముద్దాడ ప్రసాదు , గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, జే ఆర్ నాయుడు, గణేష్, శ్రీను, ఈశ్వరరావు, రాజుకుమార్ హేమలత , సంధ్యా, లక్ష్మి, అధిక సంఖ్యలో క్లాప్ ఆటో లోడర్స్ పాల్గొన్నారు.

# గాజువాకలో నృత్య కళాకారుల సందడి వైభవంగా ప్రారంభమైన శ్రీ రాజరాజేశ్వరి కళావేదిక డాన్స్ పోటీలు



**జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం, ఏప్రిల్ 28,**

ములగాడ హౌసింగ్ కాలనీలోని శ్రీ రాజరాజేశ్వరి కళావేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు క్లాసికల్ (శాస్త్రీయ), సెమీ క్లాసికల్ మరియు ఫోక్ డాన్స్ (జానపద) పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గౌరవనీయులు శాసనసభ్యులు శ్రీ గణబాబు గారు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను అధికారికంగా ప్రారంభించారు.

**కళలు యువతకు స్ఫూర్తిదాయకం శ్రీ గణబాబు:**

ఈ సందర్భంగా శ్రీ గణబాబు గారు మాట్లాడుతూ, ప్రాచీన కళలను ఆదరించడం మన బాధ్యతని, యువతలో దాగి ఉన్న సృజనాత్మక ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి వేదికలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సాంస్కృతిక విలువలని కాపాడుకోవడంలో రాజరాజేశ్వరి కళావేదిక చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

**శ్రీ దండు నాగేశ్వరరావు గారికి ఘన సత్కారం:**

సాంస్కృతిక రంగంలో నిరంతర సేవలు అందిస్తున్న గురుజాడ సాంస్కృతిక వేదిక కార్యదర్శి శ్రీ దండు నాగేశ్వరరావు గారిని గుర్తించి, ఈ వేదికపై శ్రీ గణబాబు గారు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం విజేతులకు బహుమతి ప్రధానం చేసారు.

దండు నాగేశ్వరావు గారు మాట్లాడుతూ.. కళాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు.

గురజాడ సాంస్కృతిక వేదిక, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారుల్ని ప్రోత్సహిస్తుందని తెలిపారు.

# ద్వారకాతిరుమల దేవస్థానం ఈవోకు వైఎస్ఆర్‌సీపీ నాయకుల ఘన సన్మానం.



**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా ఏప్రిల్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వేంద్ర త్రినాథరావును సోమవారం వైఎస్ఆర్‌సీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి ఘనంగా అభినందనలు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి మరియు భక్తుల సౌకర్యాల మెరుగుదలకు తమ వంతు సహకారం ఉంటుందని, ఈవో ఆధ్వర్యంలో క్షేత్రం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.

ఈఅభినందనకార్యక్రమంలోపెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ,చిలుకూరి నాగసుబ్రహ్మణ్యం, చిలుకూరిచంద్రశేఖర్,రామాయణం కేశవాచారి,బొంతు సింహాచలం,అంబటి చిన్న ,ఇతర కార్యకర్తలు పాల్గొని ఈవోకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీవారి శాశ్వత నిత్యాన్నదానానికి విరాళం.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ఏప్రిల్ 27 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత నిత్యాన్నదాన పథకానికి సోమవారం కాకినాడ వాస్తవ్యులు ప్రగళ్ళపాటి వెంకటేష్ బాబు కుటుంబ సభ్యులు లక్ష రూపాయలు విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దేవస్థానం ఏఈవో మెట్టపల్లి దుర్గారావు దాతలను అభినందించి, స్వామివారి ప్రసాదాలను, నిత్యాన్నదాన బ్రాండ్ పత్రాన్ని అందజేశారు.

# చిరంజీవి నిత్యశ్రీ నూతన వస్త్ర బహుకరణ కార్యక్రమంలో పాల్గొన్న యాగంటి



**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, ఏప్రిల్ 27:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగా చిన్న నాసరయ్య మనవరాలు చిరంజీవి నిత్యశ్రీ నూతన వస్త్ర బహుకరణ మహోత్సవ కార్యక్రమం జరిగింది. మహోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జున రావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో యాగంటి తోపాటు కోలగుట్ల టీడీపీ నాయకులు దుగ్గెంపూడి జానకి రామయ్య , యర్రా భాస్కర్ రావు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ కు మూడు అర్జీలు



**తూర్పుగోదావరి/ సీతానగరం/ ఏప్రియల్ 27/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు మూడు వినతులు వచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రఘుదేవపురం యనమదల వీధిలో నిర్వహిస్తున్న బ్యాటరీ రీసైకిలింగ్ యూనిట్ వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దానిని మూసివేయాలని చలమళ్ళ అరవాల రాజు కోరగా, రాపాక శ్రీరామ్ నగరంపరిధిలో వారం రోజులుగా మంచినీటి సరఫరా, ఆరు నెలలుగా వీధి దీపాలు, మూడు నెలలుగా చెత్త సేకరణ సక్రమంగా లేవని గుండుబోగుల పోశిరావు ఫిర్యాదు చేయగా, రఘుదేవపురానికి చెందిన నారే వెంకటేశ్వర్లు తన నివాస భూమికి సంబంధించి పట్టాలు మరియు పొజిషన్ సర్టిఫికెట్ లు ఇతరులకు ఇవ్వవద్దని అర్జీలు అందించినట్లుగా మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి-ఎస్ఐ శ్రీనివాసులు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఏప్రిల్ 27:**

సైబర్ నేరాలు పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని ఒంటిమిట్ట ఎస్ఐ శ్రీనివాసులు మహిళలు విజ్ఞప్తి చేశారు. ఒంటిమిట్ట మండలం మంటపంపల్లె గ్రామాన్ని సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడారు. మహిళల పై నేరాలు సైబర్ నేరాలు ఉద్యోగ మోసాలు భూవివాదాలు చిట్ ఫండ్ మోసాల గురించి వివరించారు. ముఖ్యంగా సైబర్ నేరాలు నేటి సమాజంలో పెరిగిపోతున్నాయి ఎస్సై అన్నారు. సైబర్ నేరాలు పట్ల మహిళలకు అవగాహన లేకపోవడంతో బ్యాంక్ ఖాతాల నుంచిడబ్బులనుసైబర్‌నెరగాళ్లు దోచుకుంటున్నారన్నారు. సైబర్ నేరాలు జరిగినప్పుడు బ్యాంకులు గాని సైబర్ పోలీసులు గాని సంప్రదించాలన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట పోలీస్ సిబ్బంది మంటపంపల్లె గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎమ్మిగనూరులో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలు సంపూర్ణ బంద్

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు ఏప్రిల్ 27**




భారతదేశంలోని అన్ని రాష్ట్రాల వ్యవసాయ ఉత్పాదక డీలర్లు, సంఘాలు, ఎరువులు, పురుగు మందులు విత్తనాల డీలర్ల సంఘాలు దీర్ఘకాలంలో పెండింగ్లో ఉన్న డిమాండ్లకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా సంపూర్ణబంద్‌నిర్వహణలో భాగంగా 27.04.2026 అనగా సోమవారం నాడు ఎమ్మిగనూరులో నిరవధిక సమ్మె చేశారు..

ప్రస్తుతం దాదాపు ప్రతి రాష్ట్రంలోని డీలర్లను ప్రభావితం చేస్తున్న సమస్యలు..

న్యూఢిల్లీలోని ఆగ్రో ఇన్పుట్ డీలర్స్ అసోసియేషన్ (ూ×ణూ) ఈ డిమాండ్లకు పూర్తి మద్దతు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం ముందు ఈ క్రింది కీలక అంశాలును ఉంచింది

**1.బలవంతపు అనుసంధానం పై నిషేధం**

సబ్సిడీ లేని/నిరుపయోగమైన ఉత్పత్తులను సబ్సిడీ ఎరువులతోకంపెనీలుబలవంతంగాఅనుసంధానించ డాన్ని నేరంగా ప్రకటించాలి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకొని ఇటువంటి పద్ధతులపై దేశవ్యాప్తంగా నిషేధం విధించాలి..

**2.రోడ్డు మార్గంలో ఉచిత సరఫరాను (FOR )నిర్ధారించుకోండి**

కంపెనీలు జరుగులను నేరుగా డీలర్ అమ్మకము కేంద్రానికి (పాయింట్ ఆఫ్ సేల్) చేరవేసేలా చూడాలి. ప్రస్తుతం యూరియా తరచుగా రైల్వే స్టేషన్ల వద్ద డెలివరీ చేయబడుతుంది. దీనివల్ల డీలర్లు ఒక్కో బస్తా కు 40 నుండి 50 వరకు అదనపు ఖర్చును భరించాల్సి వస్తోంది..

**3.మార్జిన్ లో పెరుగుదల**

పెరుగుతున్న నిర్వహణ ఖర్చులు మరియు ద్రవయోల్బణం దృష్ట్యా డీలర్ మార్జిన్ ను కనీసం 8% పెంచాలి.

4.సాథీ పోర్టల్లో ఉపశమనం సాథీ పోర్టల్ వినియోగాన్ని గ్రామీణ చిల్లర వ్యాపారులకు ఖచ్చితం చేసి కేవలం తయారీదారులు మరియు టోకు వ్యాపారులకు మాత్రమే పరిమితం చేయాలి..

5.హెచ్ టీ బిటి విత్తన విధానం

విరుద్ధమైన విత్తనాలపై కఠినమైన నిషేధం ఉండాలి. లేదా నియంత్రిత అమ్మకాల కోసం ఆదికృత డీలర్లకు అనుమతి మంజూరు చేయాలి..

**6.డీలర్లకు సాక్షి హోదా**

సీల్ చేసిన నమూనాలు నాణ్యత పరీక్షలలో విఫలమైన సందర్భాలలో డీలర్ను నిందితుడిగా కాకుండా సాక్షిగా పరిగణించాలి. డీలర్ జిల్లా వ్యవసాయ అధికారి జారీ చేసిన లైసెన్స్ ఆధారంగా మాత్రమే సీల్ చేసిన సరుకును విక్రయిస్తాడు కాబట్టి నాణ్యతకు సంబంధించిన పూర్తి బాధ్యత తయారీదారుడిదే అయి ఉండాలి..

**7.గడువు ముగిసిన పురుగుమందుల విధానం**

డీలర్ల నుండి పాతా లేదా గడువు ముగిసిన నిలువలను కంపెనీలు తిరిగి తీసుకోవడం తప్పనిసరిగా ఉండాలి.

8.చట్టపరమైన సవరణ

చట్టపరమైన వివాదాలలో చిల్లర వ్యాపారిని "మొదటి పక్షంగా" పరిగణించే కొత్త విత్తన పురుగుమందుల బిల్లు 2025 లోని కఠినమైన నిబంధనను సడలించాలి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎమ్మిగనూరు లోని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ మరియు విత్తనాల డీలర్లు, చిరు వ్యాపారులు, అందరూ కలిసి సంపూర్ణంగా బంధు నిర్వహించారు..

# చిన్న తిరుమలలో బ్రహ్మోత్సవ సంబరం..

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన టీటీడీ.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఏప్రిల్ 27 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా సోమవారం కలియుగ వైకుంఠం తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ద్వారకాతిరుమల స్వామివారికి పట్టువస్త్రాలను అందజేశారు.తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన టెంపుల్ ఏఈఓ కే. మోహన్ రాజు పెద్ద తిరుపతి నుంచి పట్టువస్త్రాలను తీసుకువచ్చి స్వామివారికి సమర్పించారు. ఆలయ మర్యాదల ప్రకారం ద్వారకాతిరుమల దేవస్థానం అధికారులు, అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

అనంతరం స్వామివారి సన్నిధిలో పట్టువస్త్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తిరుమల శ్రీవారికి, ద్వారకాతిరుమల క్షేత్రానికి మధ్య ఉన్న పురాతన అనుబంధానికి ఈ పట్టువస్త్రాల సమర్పణ నిదర్శనమని ఆలయ అధికారులు పేర్కొన్నారు.

ఏటా బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమల నుండి పట్టువస్త్రాలు రావడం ఇక్కడి భక్తులకు ఒక ప్రత్యేక అనుభూతినిస్తుంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి -: జిల్లా రెవిన్యూ అధికారి నారదముని



**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ 27**

పల్నాడు కలెక్టరేట్ నరసరావుపేట: సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా రెవిన్యూఅధికారినారదముని అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రజల నుంచి 232అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి నారదముని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.

అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు.

అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు.

జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండాఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

# భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

**మార్కాపురం, ఏప్రిల్ 22 ( జన సముద్రం న్యూస్)**






ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ మైనార్టీ విభాగం చైర్మన్ డా. షేక్ మహబూబ్ వలి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి.

మార్కాపురం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఏపీ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, గుంటూరు తూర్పు మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా షేక్ మహబూబ్ సుభానీ, బి. జీవయ్య, షేక్ ఖాసిం షరీఫ్, షేక్ ఖాసిం వలి, షేక్ ఖాసిం, షేక్ ఖాసిం పీరా, షేక్ యాసిన్, జి. నాగరాజు తదితరులు పార్టీ కండువా కప్పుకుని కాంగ్రెస్‌లో చేరారు.

కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు షేక్ రెహనాబాను, మైనార్టీ సెల్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో పార్టీ బలోపేతానికి మరిన్ని చేరికలు ఉంటాయని నాయకులు తెలిపారు.

# విద్యా మిత్ర' వేసవి క్యాంపు ప్రారంభం

**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 27/ జనసముద్రం న్యూస్ :**





విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా ప్రభుత్వం నిర్వహిస్తున్న 'విద్యా మిత్ర' సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఉప మండల అభివృద్ధి అధికారి ఎం.వి. రెడ్డి కోరారు.

సోమవారం బొబ్బిలంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్.ఎం కోలా సత్యనారాయణ అధ్యక్షతన ఈ క్యాంపు ప్రారంభమైంది.

ఈ కార్యక్రమం 45 రోజుల పాటు సాగే ఈ క్యాంపులో విద్యార్థులకు భాష, గణిత సామర్థ్యాలతో పాటు క్రీడలు, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్యాంపునకు హాజరైన విద్యార్థులకు గ్రామ పంచాయతీ తరపున నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థులు తరుణ్ దేవి, రేష్మా వాలంటీర్లుగా సేవలందిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ భారతి, ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం దొరబాబు, ఉపాధ్యాయులు రత్నప్రసాద్, సత్యనారాయణ, సింగారావుమరియుపంచాయతీసిబ్బందిపాల్గొన్నారు.

# జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు: జిల్లా కలెక్టర్ అంకిత్

**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 27**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు, సరఫరా పరిస్థితులపై జిల్లా కలెక్టర్ అంకిత్ సోమవారం సంబంధిత శాఖల అధికారులు,రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంధన సరఫరా వ్యవస్థలో ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి, క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా విషయంలో ఎటువంటి సమస్యలు లేవని స్పష్టం చేశారు. అయితే కొన్ని ప్రాంతాల్లో రిటైల్ స్థాయిలో అపోహల కారణంగా అనవసర గందరగోళం ఏర్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. ప్రజలు తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, ముందస్తు కొనుగోళ్లు చేయకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో వరి కోత యంత్రాలు, రవాణా లారీలు, వ్యవసాయ యంత్రాలకు ఇంధన సరఫరాలో ఎటువంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పెట్రోల్ బంక్‌పై క్షేత్రస్థాయి పర్యవేక్షణ పెంచాలని, తాసిల్దారులు బంకుల రికార్డులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని




ఆదేశించారు. ఇండెంట్ బుకింగ్ విధానాన్ని ముందుగానే సమర్థవంతంగా అమలు చేయాలని, అవసరమైన చోట ముందస్తు బుకింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అధిక మొత్తంలో డీజిల్ కొనుగోలు జరిగే అవకాశం ఉన్నందున అటువంటి కార్యకలాపాలు పునరావృతం కాకుండా పటిష్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందని తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఇటువంటి ప్రచారాల వల్ల ప్రజల్లో భయాందోళనలు ఏర్పడి అనవసరంగా ముందస్తు కొనుగోళ్లు జరుగుతున్నాయని, జిల్లాలో ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు.

రిటైల్ అవుట్‌లెట్ల వద్ద నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, పౌరసరఫరాల శాఖతో పాటు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వ్యవసాయ, పారిశ్రామిక అవసరాల పేరుతో అధిక మొత్తంలో డీజిల్ నిల్వచేసి బ్లాక్ మార్కెటింగ్ లేదా అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల స్టాక్ వివరాలను వెంటనే సమగ్ర నివేదిక రూపంలో సమర్పించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్ ను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ సరిహద్దు ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా జరిగే పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లు మరియు రవాణాను అరికట్టవచ్చని తెలిపారు. రిటైల్ అవుట్‌లెట్లపై పౌరసరఫరాల శాఖతో కలిసి నిరంతర పర్యవేక్షణ అవసరమని అన్నారు . బ్లాక్ మార్కెట్ లేదా అక్రమ రవాణాలో పాల్గొనేవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ఉపాధి కూలీల కనీస వసతులుపెండింగ్ బిల్లులు

## పని ప్రదేశంలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండలం**
**ఏప్రిల్ 27వ తేదీ 2026 జనసముద్రం న్యూస్**

అమడగూరు మండలం 10 గ్రామ పంచాయతీల క్షేత్రస్థాయి గ్రామాలలోని మహమ్మదాబాద్ గ్రామాలలోఅమడగూరు మండలం మహమ్మదాబాద్ పిచ్చిలి కొండ గుట్టలలో జాతీయగ్రామీణ ఉపాధి కూలీలు పనిచేసే ప్రదేశంలోవ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బి కదిరప్ప ఉపాధి కూలీలతో మాట్లాడుతూ పెండింగ్ ఉన్న బిల్లులుచెల్లించాలి మౌలిక సదుపాయాలు కల్పించాలి గ్రామీణఉపాధి పథకం యధావిధిగా కొనసాగించాలి

అమడగూరు మండలాల వారీగా ప్రతి గ్రామంలో కరువు పని జాతీయ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశంలో ఉపాధి కూలీలుతో జిల్లా కార్యదర్శి బొచ్చుకదిరప్ప మాట్లాడుతూ

వేసవి ఎండాకాలం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మండే ఎండలో ఉపాధి కూలీలు పనిచేస్తూ వడదెబ్బకు గురవుతున్న పరిస్థితులు స్పష్టంగా గమనించబడినవి

అనేక ప్రాంతాల్లో కూలీలకు కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేకపోవడం వల్ల వారి ఆరోగ్యం, ప్రాణ భద్రత ప్రమాదంలో పడుతున్నది

ప్రధాన సమస్యలు ఎన్ ఎం ఎం ఎస్ ప్రోగ్రోస్ ఫోటోలు టైమింగ్ ఉదయం8:30కి పెంచాలి

ఉపాధి కూలీలకు రావలసిన వేతనాలు పెండింగ్‌లో ఉన్న తక్షణమే ఇవ్వాలని



పనిస్థలాల్లో త్రాగునీరునీడ టెంట్లు లేకపోవడం

మెడికల్ కిట్లు అందుబాటులో లేకపోవడం

మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వంటి వేడి నివారణ సదుపాయాలు లేకపోవడం గ్రామీణ ఉపాధి చట్టం ప్రకారం కల్పించాల్సిన హక్కులు అమలు కాకపోవడం

ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలనే ఉద్దేశంతో సంబంధిత మండల అధికారులకు తక్షణమే తెలియజేయడం జరుగుతోంది అలాగే జిల్లా కలెక్టర్ గారు మరియు పీడీ గారి దృష్టికి కూడా ఈ విషయాలు తీసుకువెళ్లడం జరిగింది

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్లు పెండింగ్‌లో ఉన్న కూలీల బిల్లులను తక్షణమే చెల్లించాలి

ప్రతి పనిస్థలంలో త్రాగునీరు, నీడ, మెడికల్ కిట్ తప్పనిసరిగా కల్పించాలి

వడదెబ్బ నివారణ కోసం మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి

ఉపాధి కూలీల ప్రాణ భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

గ్రామీణ ఉపాధి చట్టాన్ని పూర్తిగా అమలు చేయాలి అదేవిధంగా శ్రీ శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఎండాకాలమంతా ఉపాధి కూలీల పనిస్థలాలను నిరంతరం పర్యవేక్షిస్తూ కూలీల ప్రాణాలు కాపాడే చర్యలు చేపడుతున్నాము. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం శ్రీ సత్య సాయి జిల్లా సమితి ఉపాధి కూలీలతోనే మమేకమవుతామని తెలిపారు

గ్రామ స్థాయిలో గ్రామ కమిటీలు, మండల స్థాయిలో మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడం జరుగుతోంది. కూలీల డిమాండ్ల సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము

కూలీల హక్కుల సాధన కోసం, వారి ప్రాణ రక్షణ కోసంసత్య సాయి జిల్లా సమితి ఉపాధి కూలీలతోనే మమేకమవుతామని తెలిపారు గ్రామస్థాయిలో గ్రామ కమిటీలు మండల స్థాయిలో మండల కమిటీలు ఏర్పాటు చేస్తూ సంఘాన్ని బలోపేతం చేయడం జరుగుతుంది కూలీల డిమాండ్లు సాధన కోసం నిరంతరం పోరాటాలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నాము కూలీల హక్కులు సాధన కోసం రాష్ట్ర ప్రాణ రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా పనిచేస్తుంది ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉపాధి కూలీలు ఆదినారాయణ రమణ నాయక్ తిరుపాల్ నాయక్ బాలు నాయక్ తదితరులు పెద్ద ఎత్తున ఉపాధి మహిళ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



- కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు..
- పెట్రోల్ బంకుల వద్ద పోలీసుల నిరంతర నిఘా-
అన్నమయ్య జిల్లా పోలీస్.

# ఇంధన నిల్వలు పుష్కలం.. వదంతులు నమ్మకండి

**జనసముద్రం న్యూస్, మదనపల్లె, ఏప్రిల్ 27:**

అన్నమయ్య జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు స్పష్టం చేశారు. సోమవారం ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో జిల్లాలోని ప్రస్తుత ఇంధన పరిస్థితిని వివరించారు.

ప్రస్తుతం రాష్ట్రంలో పెట్రోల్ మరియు డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఎస్పీ తెలిపారు. రవాణా వ్యవస్థలో తలెత్తిన కొన్ని తాత్కాలిక సాంకేతిక కారణాల వల్ల సరఫరాలో స్వల్ప జాప్యం జరిగిందని, ఇది రెండు మూడు రోజుల్లోనే సాధారణ స్థితికి వస్తుందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చమురు సంస్థల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, అన్ని బంకులకు ఇంధనం సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

వదంతులను నమ్మి, భయాందోళనతో అవసరానికి మించి ఇంధనాన్ని కొనుగోలు చేసి ఇళ్ల వద్ద నిల్వ ప్రమాదమని ఎస్పీ హెచ్చరించారు.

ఇళ్లలో ఇంధనాన్ని నిల్వ చేయడం వల్ల అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ప్రజలు ఇలా అనవసరంగా నిల్వలు చేయడం వల్ల, నిజంగా అవసరమైన వారికి ఇంధనం దొరకని పరిస్థితి ఏర్పడుతుంది. పోలీసులు రెవెన్యూ, సివిల్ సప్లైస్ శాఖలతో కలిసి ఇంధన నిల్వలు, సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలోనిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల వద్ద పోలీసు అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని, రద్దీ ఎక్కువగా ఉన్న చోట ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించామని ఎస్పీ పేర్కొన్నారు. ఇంధన కొరతపై తప్పుడు ప్రచారం చేసినా, వదంతులు వ్యాప్తి చేసినా, లేదా ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేసి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్మిడి పాపారావును పరామర్శించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 27**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కొమ్మిడి పాపారావు ను విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యసేవలు అందించాలని అధికారులకు సూచించారు. పాపారావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గొల్లపల్లి నరేష్, బిక్కసాని సత్యనారాయణ, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అందుబాటులోకి పెట్రోల్, డీజిల్



కాటవరంలోని పెట్రోల్ బంక్




రఘుదేవపురంలోని పెట్రోల్ బంక్

**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఏప్రియల్ 27/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం కాటవరంలోని పెట్రోల్ బంక్‌లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వేల లీటర్ల పెట్రోల్, 10 వేల లీటర్ల డీజిల్ కొత్తగా లోడ్ అయ్యాయని, అలాగే రఘుదేవపురంలోని పెట్రోల్ బంక్‌లోను పెట్రోల్, డీజిల్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. మండల ప్రజలు ఇంధన కొరతపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. వాహనదారులు ఇంధనాన్ని పొదుపుగా వాడుకోవాలని శ్రీనివాస్ సూచించారు. ప్రస్తుతం కార్లకు గరిష్టంగా 30 లీటర్ల వరకు మాత్రమే పెట్రోల్/డీజిల్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇక రైతుల అవసరాల దృష్ట్యా, వీఆర్వో లేదా ఏవోల విజ్ఞప్తి మేరకు మాత్రమే టిన్నుల్లో ఇంధనాన్ని సరఫరా చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అద్భుత అన్నదానం దివ్యాంగుల కుటుంబానికి చిరు ఆర్థిక నగదు సహాయం

**రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 27**
**(రైల్వే కోడూరు నియోజకవర్గ న్యూస్ ఇంచార్జ్ పాణ్యం లోకేష్ బాబు)**



ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ, పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఉదయం,మధ్యాహ్నం మరియు రాత్రి ప్రత్యేక అద్భుత అన్నదానం ఏర్పాటుచేసి అందరి ఆకలి తీర్చిన ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన దివ్యాంగుల వికలాంగుల కుటుంబానికి చిరు ఆర్థిక సహాయం నగదు రూపం లో అందించి గొప్ప మానవత్వం చాటుకున్న ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం దినదిన అభివృద్ధి చెందాలని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం ద్వారా ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు చిరు ఆర్థిక సహాయం పొందిన వికలాంగుల కుటుంబం ప్రత్యేకమైన కృతజ్ఞతలతో కూడిన ధన్యవాదాలు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందానికి ప్రత్యేకంగా తెలిపారు

ఇలాగే ఎవరైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా ప్రత్యేకంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755,7382868619,9440883354,8501005384.

# లకుమల్ల నరసింహారావు దశదినకర్మలకు హాజరైన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అశ్వాపరం మండలం నెల్లిపాక బంజరు గ్రామం లకుమల్ల నరసింహారావు దశదినకర్మ కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై, వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నరసింహారావు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, గొర్రెముచ్చు, ఏకాంబరం, రామారావు, లకుమల్ల కృష్ణ, బిక్కసాని సత్యనారాయణ, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో మరణించిన ఏఆర్ఎస్సై కుటుంబానికి చెక్కును అందజేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



జిల్లా ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వరస్తూ గుండెపోటుతో ఇటీవల మరణించిన ఏఆర్ఎస్సై ప్రకాశరావు కుటుంబానికి సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తన కార్యాలయంలో చెక్కు రూపంలో 1,00,000/-(లక్ష రూపాయల) నగదును అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో నిరంతరం విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది తమ ఆరోగ్యాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.మరణించిన పోలీసుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ప్రభుత్వం తరపున మరణించిన పోలీసు అధికారుల కుటుంబాలకు అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీసిఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి,జిల్లా కార్యాలయ ఏవో మంజ్యా నాయక్,సూపరింటెండెంట్ శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# కెసి తండాలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 27**

తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పిట్లం మండలం కేసీ తాండ గ్రామపంచాయతీలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు సవైసింగ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో ప్రారంభమైందని పార్టీ కార్యాలయాలు నియోజకవర్గాలు గ్రామస్థాయిలో గులాబీ జెండాలు ఎగరవేసినట్లు తెలిపారు వేడుకల సందర్భంగా 2001 ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భధించిందని రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రజలతో కలిసి పోరాటం సాధించిందన్నారు ఈ సందర్భంగా వేసవిదృష్ట ఆయా గ్రామాలు తదితరచోట్ల జెండా ఆవిష్కరణలు త్వరగా చేపట్టి పలుచోట్ల రక్తదాన శిబిరాలు సైతం నిర్వహించినట్లు తెలిపారు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ భవిష్యత్ లక్ష్యాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చందులాల్ మాజీ సర్పంచ్ సుభాష్ రెడ్డి మోతిలాల్ బాల్ సింగ్ చిన్న సంతోష్ రావు గ్రామస్తులు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై చినవెంకన్న విహారం...


## సత్యా కృష్ణుని అవతారంలో దర్శనం.



శ్రీ సత్యా కృష్ణుని అలంకారము



ధ్వజరోహణ కార్యక్రమాన్ని చేస్తున్న అర్చకులు.



హంస వాహనంపై కొలువుతీరిన స్వామివారు.

**జనసముద్రం న్యూస్ ,ఏప్రిల్ 27**
**ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైశాఖ మాస తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాలు రెండవ రోజు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. క్షేత్ర సంప్రదాయం ప్రకారం నిర్వహించిన ప్రత్యేక పూజలు, వాహన సేవలతో ద్వారకాతిరుమల క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.

బ్రహ్మోత్సవాల రెండవ రోజున స్వామివారిని శ్రీ సత్యా కృష్ణుని అవతారంలో అత్యంత సుందరంగా అలంకరించారు.

మువ్వగోపాలుని రూపంలో మురిపిస్తున్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పుష్పాలంకరణలు, ఆభరణాలతో శోభిస్తున్న స్వామివారి రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.సోమవారం రాత్రి బ్రహ్మోత్సవాలకు ప్రధాన ఘట్టమైన అంకురార్పణ, రుత్విగ్వరణం మరియు ధ్వజరోహణ కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సకల దేవతలను ఉత్సవానికి ఆహ్వానిస్తూ గరుడ ధ్వజాన్ని ఆవిష్కరించారు.

అనంతరం రాత్రి వేళ స్వామివారు హంస వాహనంపై కొలువుదీరి క్షేత్ర పురవీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు.

మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. క్షేత్ర పురవీధుల్లో సాగిన ఈ శోభాయాత్రలో భక్తులు అడుగడుగునా కర్పూర నీరాజనాలు అర్పించారు.

ఉత్సవాల నేపథ్యంలో దేవస్థాన అధికారులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. సాంస్కృతిక వేదికపై భజన బృందాల కోలాహలం, భక్తి రంజని కార్యక్రమాల జరిగిన భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను కనువిందు చేశాయి.

**నేడు జరగనున్న కార్యక్రమాలు.**

ఉదయం 7 గంటలకుసూర్యప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం.

రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారికి గ్రామోత్సవం.

## డిండిలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27: డిండి :-**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీశ్రేణులు ఘనంగా నిర్వహించారు.స్థానిక జాతీయ రహదారిలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ జెండాను పార్టీ పట్టణాధ్యక్షులు గిరమోని శ్రీనివాస్ ఎగరవేశారు. తదనంతరం కేక్ కట్ చేసి,పార్టీ ఆవిర్బావ శు భాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున పార్టీ నినాదాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న లింగమయ్య, బలుముల తిరుపతయ్య, పోలం ఈశ్వర్,గుర్రం సురేష్ ,పీర్ మహమ్మద్,



జైపాల్ నాయక్, బాసు నాయక్,గొడుగు శేఖర్, గుర్రం సురేష్,గొడుగు శ్రీశైలం, సిహెచ్ ప్రమీల, శ్రీనివాస్ చారి, గిరమోని ఎల్లయ్య, జయవర్ధన్, అన్వర్,యాదగిరి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## గులాబీ జెండాను ఆవిష్కరించినా తురకలపల్లి గ్రామ అధ్యక్షులు బుషిపకుల రామకృష్ణ

**జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 27:**

తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీకయైన మన గులాబీ జెండా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో అలుపెరగని పోరాటంతో రాష్ట్రాన్నితెచ్చిన జెండా. అభివృద్ధిలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన జెండా! మన గులాబీ జెండా బీఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారంబీఆర్ఎస్ 26వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుష్పాకుల రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులకు,కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో తురకలపల్లి గ్రామ ప్రధాన కార్యదర్శి ఐల శేఖర్ గౌడ్ విరపాకుల నాగరాజ్ పార్టీ నాయకులు కొంగండ్ల ,వెంకయ్య వీరపాకుల



మల్లేష్‌లిఐల సైదులు గౌడ్ వీరపాకుల మల్లేష్ లక్ష్మయ్య బాలస్వామి వీరపాకుల వెంకటయ్య నేట రాజు కొంగండ్ల మల్లేష్ చిటికెల నరసింహ ఐల చిన్న వెంకటయ్య గౌడ్ కొంగండ్ల సైదులు విరపాకుల పరశురాములు కొంగండ్ల పుట్ట శంకర్ రాములు పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నాయకులకు కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




## పిజిఆర్ఎస్ కు మూడు అర్జీలు

**తూర్పుగోదావరి/ సీతానగరం/**
**ఏప్రియల్ 27/ జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌కు మూడు వినతులు వచ్చినట్లు డిప్యూటీ ఎంపీడీవో కె.వి.ఎస్.ఎస్.ఎస్. మూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రఘుదేవపురం యనమదల వీధిలో నిర్వహిస్తున్న బ్యాటరీ రీసైకిలింగ్ యూనిట్ వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దానిని మూసివేయాలని చలమళ్ళ అరవాల రాజు కోరగా, రాపాక శ్రీరామ్ నగరంపరిధిలో వారం రోజులుగా మంచినీటి సరఫరా, ఆరు నెలలుగా వీధి దీపాలు, మూడు నెలలుగా చెత్త సేకరణ సక్రమంగా లేవని గుండుబోగుల పోశిరావు ఫిర్యాదు చేయగా, రఘుదేవపురానికి చెందిన నారే వెంకటేశ్వర్లు తన నివాస



భూమికి సంబంధించి పట్టాలు మరియు పొజిషన్ సర్టిఫికెట్ లు ఇతరులకు ఇవ్వవద్దని అర్జీలు అందించినట్లుగా మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి వేడుకలు



**తూర్పుగోదావరి/సీతానగరం/**
**ఏప్రియల్ 27/ జనసముద్రం న్యూస్:**

అమరావతి నగర రూపశిల్పి, అమరేశ్వరుని పరమ భక్తుడు రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు జయంతి వేడుకలను సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అధికారులు నివాళులర్పించారు. వెంకటాద్రినాయుడు 33 ఏళ్ల పాటు 552 గ్రామాలను ఆర్థికంగా, సాంస్కృతికంగా అభివృద్ధి పథంలో నడిపించారని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి కొనియాడారు. ఆధ్యాత్మిక, చారిత్రక కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దడంలో ఆయన కృషి అపారమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనమిచ్చే నిజమైన నివాళి అని మూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎం.వి.రెడ్డి, ఏవో సుబ్రహ్మణ్యం, సిబ్బంది సతీష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


## నూతన వధూవరులను ఆశీర్వదించిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం సభ్యులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 27;**



మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం నందు సోమవారం జరిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కౌన్సిల్ నెంబర్ మాగులూరి రాంబాబు పెద్ద కుమారుడు మాగులూరి సంతోష్ కుమార్ వెడ్స్ రాశి ప్రియ వివాహ వేడుకల్లో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్,, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి,,దళిత సీనియర్ నాయకులు కర్ర చిన రంగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రూ.10వేలు లంచం ఇవ్వలేదని రీసర్వేలో తనకు భూమే లేకుండా చేశాడు:



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 27 ఏప్రిల్ :-**

ప్రభుత్వం 35 ఏళ్ళ క్రితం తన పేరున 2.5ఎకరాల భూమిని పట్టా ఇచ్చింది. ఆ భూమిలో వ్యవసాయం చేసుకుంటూ ఇన్నాళ్లు కుటుంబాన్ని పోషించుకునే వాడిని. ఆరు నెలల క్రితం రీ సర్వేకి వచ్చిన వీఆర్ఏ విజయ్ తనను రూ.10 వేలు లంచం అడిగారు. తాను ఇవ్వలేనని చెప్పడంతో నా పేరున ఉన్న పట్టా భూమిని నాకు లేకుండా చేశాడు. ఆరు నెలలుగా కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నా అధికారులు న్యాయం చేయలేదని మదనపల్లి కలెక్టరేట్ కు వచ్చిన గాలివీడు మండలం, కోటకాడపల్లె బాధితుడు షేక్ రాజావలి సోమవారం తన గోడును మీడియాకు చెప్పి కన్నీటి పర్యంతమయ్యాడు.

## మాచర్ల పట్టణంలో పెట్రోల్ బంకులు ఆకస్మిక తనిఖీ

**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఏప్రిల్ 27;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో ఇంధన సరఫరా పరిస్థితులపై అధికారులు దృష్టి సారించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాచర్ల తాసిల్దార్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖ అధికారులతో కలిసి పట్టణంలోని పలు పెట్రోల్ బంకులను ఆకస్మికంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా బంకుల్లో అందుబాటులో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలను స్వయంగా తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.




ఈ సందర్భంగా బంకుల్లో అందుబాటులో ఉన్న పెట్రోల్, డీజిల్ నిల్వలను స్వయంగా తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని యాజమాన్యాలకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు.

ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మినిమం స్టాక్‌ను తప్పనిసరిగా నిల్వ ఉంచాలని, ముఖ్యంగా అంబులెన్స్‌లు, అత్యవసర సేవలకు ఇంధనం అందుబాటులో ఉండేలా చూడాలని తాసిల్దార్ ఆదేశించారు. అదేవిధంగా పరిస్థితులను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి, వారి ఆధ్వర్యంలో నిరంతర పరిశీలన కొనసాగుతుందని తెలిపారు.

ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని యాజమాన్యాలకు సూచించారు. ఈ చర్యలతో మాచర్లలో ఇంధన కొరత లేకుండా ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, పోలీస్ అధికారులు, హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram